సాక్షి 24|7
ప్రకాశం
గురువారం 24-8-2017

నగరంలో ‘సురభి’ చమక్కులు


ఒంగోలులోని కర్నూలు రోడ్డులో ‘సెల్ పాయింట్’ షోరూంను ప్రముఖ హీరోయిన్ సురభి బుధవారం ప్రారంభించారు.

16 లో



సర్కారు కప్పగంతులు

ఆరుతున్న తడిగొంతులు



నీటిమట్టం తగ్గి నేల బయటపడిన ఒంగోలులోని 2వ సమ్మర్ స్టోరేజీ ట్యాంకు

- ఒట్టిపోయిన శ్రీశైలం, సాగర్ జలాశయాలు
- దిగువకు చుక్క నీరు రాని పరిస్థితి
- జిల్లాకు తాగునీటి ఇక్కట్లు
- అడుగంటిన ఎస్ఎస్ ట్యాంకులు
- ఒంగోలులో వారానికోసారి నీరు
- 4 టీఎంసీల నీటి కోసం వినతి

తెల్లవారిన దగ్గర నుంచి ప్రతి ఇంట్లో నీటి కోసమే ఆరాటం. ఒంగోలు నగరం నుంచి..జిల్లాలోని మారుమూల పల్లె వరకు అన్ని చోట్లా నీటి కష్టాలే. నగరంలో వారం రోజులకు ఒకసారి అదీ అరకొరగా పట్టుమని గంట కూడా ఇవ్వని పరిస్థితి. పల్లెల్లోనూ ట్యాంకర్లు వస్తేనే గొంతు తడిసేది. మహిళలు బిందెడు నీటి కోసం పడరాని పాట్లు పడుతున్నారు. పాలకుల నిష్క్రియాపరత్వం, అధికారుల ప్రణాళికా లోపం వెరసి..జిల్లా గొంతు తడారేలా చేస్తోంది.

– వివరాలు సెంటర్‌స్ప్రెడ్‌లో



ప్రకాశం పంతులు స్ఫూర్తితో రాష్ట్రాభివృద్ధి

3 లో

తోటవారిపాలెంలో ఘోరం

- పురుగుమందు తాగి తల్లీ కుమార్తె ఆత్మహత్య
- ఎవరో చేతబడి చేశారని ఆత్మన్యూనతా భావంతో అఘాయిత్యం

7 లో



వెలిగొండ రచ్చ

- మాకు అగ్రిమెంట్ అయిన పనులను వేరొకరికి ఎలా ఇస్తారు
- కాంట్రాక్టర్ల సమస్యలను పట్టించుకోవడం లేదు
- 15 రోజుల్లో సమస్యలు పరిష్కరించాలి
- లేకపోతే న్యాయ స్థానాలను ఆశ్రయిస్తాం
- అధికారులు, ప్రభుత్వానికి వెలిగొండ కాంట్రాక్టర్ల అల్టిమేటం
- ఈ మేరకు లేఖ రాసిన కాంట్రాక్టర్లు

2 లో

బోరు బాంబ్

- ఇప్పటి వరకు 198 బోరు బావుల గుర్తింపు
- వాటిలో 152 బోరు బావులు మూసివేత
- అండర్ ప్రాసెస్‌లో మరో 46
- వెలుగులోకి రాని బోర్లు ఎన్నో..

ఒంగోలు టౌన్:

జిల్లా ప్రజలకు బోరు బావుల ప్రమాదం పొంచి ఉంది. గుంటూరు జిల్లాలో చిన్నారి బోరు బావిలో పడి సురక్షితంగా బయటకు తీసుకొచ్చిన నేపథ్యంలో ప్రకాశం జిల్లాలో అలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. జిల్లాలో పనిచేయని బోరు బావులను గుర్తించి యుద్ధప్రాతిపదికన మూసేయాలని కలెక్టర్ వినయ్‌చంద్ ఆదేశాలు జారీ చేశారు. రెవెన్యూ డివిజనల్ అధికారులు తమ పరిధిలోని తహసీల్దార్ల నుంచి ప్రతిరోజూ ఎన్ని బోర్లు మూసివేశారో నివేదికలు అందించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో తహసీల్దార్లు తమ మండల పరిధిలోని గ్రామ రెవెన్యూ అధికారులకు రెవెన్యూ అంశాలను పూర్తిగా పక్కన పెట్టించి పనిచేయని బోరు బావులను గుర్తించి వాటిని మూసివేయించే పనిని అప్పగించారు. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకు జిల్లాలో 198 బోరు బావులను

- మిగతా 6లో



నీటి కోసం లక్షలు ఖర్చు పెట్టి బోరుబావులు వేస్తున్నారు. నీళ్లు రాకపోయే సరికి వాటిని పూడ్చకుండా అలాగే వదిలేస్తున్నారు. నోళ్లు తెరుచుకున్న బోరు బావులు పసిపిల్లల పాలిట మృత్యుకుహరాలవుతున్నాయి. బావులు తవ్విన వారి నిర్లక్ష్యం వల్ల నిండు ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. జిల్లాలో వందలాది బోరుబావులు నోళ్లు తెరుచుకొని ఉన్నాయి.

వెలిగొండ రచ్చ

సాక్షి ప్రతినిధి, ఒంగోలు : వెలిగొండ ప్రాజెక్ట్ కాంట్రాక్ట్ రచ్చ రోడ్డెక్కింది. తమకు అగ్రిమెంట్ అయిన టన్నెల్ హెడ్ రెగ్యులేటర్ పనులను కొత్తగా వేరొక కాంట్రాక్టర్‌కు ఎలా అప్పగిస్తారంటూ పాత కాంట్రాక్టర్లు ధ్వజమెత్తారు. ఇది నిబంధనలకు విరుద్ధమని, కాంట్రాక్టర్ హక్కులను కాలరాయడమని వారు మండిపడుతున్నారు. తక్షణం తమకు సమాధానం చెప్పాలని, లేకపోతే న్యాయం స్థానాన్ని ఆశ్రయిస్తామని టన్నెల్–1 పనులను చేస్తున్న కాంట్రాక్టర్ ప్రాజెక్టుల ఎస్సీ రెడ్డయ్య, సీఈ వీర్రాజు, ఈఎన్‌సీ అధికారులకు లేఖ రాశారు. దీంతో ఈ వివాదం రచ్చకెక్కింది.

వెలిగొండ ప్రాజెక్టు పనులను ఇది వరకే కొందరు కాంట్రాక్టర్లకు అగ్రిమెంట్ చేసిన ప్రభుత్వం ఆర్థిక ప్రయోజనాలే పరమావధిగా కొత్త ఎత్తుగడకు తెర లేపింది. పనులు ఆలస్యంగా చేస్తున్నారన్న సాకు చూపి కొల్లంవాగు హెడ్‌రెగ్యులేటర్ పనులతో పాటు రెండో వైపు టన్నెల్ పనులను రూ.91.15 కోట్ల మేర కడప జిల్లా టీడీపీ అధ్యక్షుడికి చెందిన ఆర్‌కె ఇన్‌ఫ్రాకు కట్టబెట్టింది. హడావుడిగా వారం గడువుతో టెండర్లు పిలిచి సింగిల్ టెండర్‌ను ఓకే చేసింది. దీని వెనుక కోట్లాది రూపాయలు చేతులు మారినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తమకు అగ్రిమెంట్ అయిన పనిని తమ అనుమతుల్లేకుండా వేరొకరికి ఎలా కట్టబెడతారంటూ టన్నెల్–1 పనులను చేస్తున్న జాయింట్ వెంచర్ (సబీర్, షూ, ప్రసాద్) కంపెనీ మండిపడుతోంది. ముందు చేసుకున్న అగ్రిమెంట్ నుంచి తమను ఎలా కట్ చేస్తారంటూ వారు ప్రశ్నిస్తున్నారు. సాంకేతికంగా టన్నెల్స్ నిర్మాణంలో తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుండా ఏకపక్షంగా ఎలా నిర్ణయం తీసుకుంటారని వారు ఇరిగేషన్ అధికారులతో పాటు ప్రభుత్వాన్ని నిలదీసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు నాలుగు రోజుల క్రితం వారు ప్రభుత్వానికి లేఖ రాశారు. లేఖ ప్రతులను ఇరిగేషన్ ఎస్‌ఈ రెడ్డయ్య, సీఈ వీర్రాజు, ఈఎన్‌సీ అధికారులకు పంపినట్లు సమాచారం. హెడ్‌రెగ్యులేటర్ పనులతో పాటు టన్నెల్ పనుల్లో ఓ భాగాన్ని మా అగ్రిమెంట్‌ను కాదని ఎలా విడదీస్తారని వారు ప్రశ్నించారు. 2018 డిసెంబర్ వరకు అగ్రిమెంట్ మేరకు గడువు ఉందని, ఆ గడువు లోపల పనులు చేయకపోతే ఆ తర్వాత చర్యలు తీసుకోవాలే తప్ప ఏకపక్షంగా ఎలా నిర్ణయం తీసుకుంటారని వారు ఆగ్రహం చెందినట్లు సమాచారం. ఎన్ని కోట్ల పనిని ఏ లెక్కన విడదీశారు..., ఎంత అమౌంట్‌ను తీసేయాలి, ఈ విషయాలేమీ మాకు చెప్పలేదని, చెప్పకుండా ఎలా నిర్ణయం తీసుకుంటారని వారు లేఖలో పేర్కొన్నారు. తమ సమస్యలన్నింటినీ 15 రోజుల్లో పరిష్కరించాలని, లేకపోతే లీగల్‌గా చర్యలు తీసుకుంటామని వారు అధికారులకు అల్టిమేటం జారీ చేస్తూ లేఖ రాసినట్లు సమాచారం.

నిబంధనలకు పాతరేసి...పనులు అప్పగింత

వెలిగొండ హెడ్ రెగ్యులేటర్ పనుల కోసం ఇరిగేషన్ అధికారులు రెండు నెలల క్రితం రూ.91.15 కోట్ల పనులకు టెండర్లు పిలిచారు. ఇందుకు కేవలం వారం రోజులు మాత్రమే గడువు ఇచ్చారు. గడువు సమయంలో ఏ ఒక్క కాంట్రాక్టర్ టెండర్లలో పాల్గొనలేదు. అధికార పార్టీకి చెందిన కాంట్రాక్టర్, అధికారులు కలిసి పనికోసం తాము ప్రభుత్వ పెద్దలు, ఇరిగేషన్ మంత్రితో మాట్లాడుకున్నామని, ఇతరులెవరూ టెండర్లు వేయరాదంటూ హెచ్చరికలు సైతం జారీ చేశారు. దీంతోపాటు రాష్ట్ర పరిధిలో ఉన్న ఏ ఒక్క పెద్ద కాంట్రాక్టర్ టెండర్‌లో పాల్గొనకుండా జిల్లా ఇరిగేషన్ ఉన్నతాధికారి ఉద్దేశపూర్వకంగానే నిబంధనలు కఠినతరం చేసినట్లు సమాచారం. దీంతో వారు పాల్గొనలేకపోయారు. ఇదే అదనుగా అధికారులు రెండవ కాల్‌గా మే 24న టెండర్లు పిలిచారు. అప్పుడు కూడా ఇదే వ్యూహాన్ని అమలు చేశారు. సదరు పని కోసం కడప జిల్లా టీడీపీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డికి చెందిన ఆర్‌కే ఇన్‌ఫ్రా కంపెనీ సింగిల్ టెండర్ దాఖలు చేసింది. ప్రభుత్వ పెద్దలు, ఇరిగేషన్ మంత్రితో చేసుకున్న ఒప్పందం మేరకే ఆర్‌కే ఇన్‌ఫ్రాకు పనులు కట్టబెట్టినట్లు తెలుస్తోంది.

రచ్చకెక్కిన టెండర్ గోల్‌మాల్

వెలిగొండ ప్రాజెక్టు టెండర్ వ్యవహారంలో అధికారులు అక్రమాలకు పాల్పడ్డారని ఏలూరుకు చెందిన ఒక కాంట్రాక్టర్ ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు సేకరించిన సదరు కాంట్రాక్టర్ నిబంధనలకు విరుద్ధంగా ఆర్‌కే ఇన్‌ఫ్రాకు పనులు కట్టబెట్టడాన్ని ప్రశ్నించారు. టెండర్ నిబంధనల మేరకు రాష్ట్రంలో ఏ ఒక్క కాంట్రాక్టర్‌కు టెండర్ వేసే అర్హత లేదన్నారు. అందువలనే పలు టన్నెల్ పనులు చేసిన నిబంధనలను అనుసరించి తాము టెండర్లలో పాల్గొనలేకపోయామని సదరు కాంట్రాక్టర్ పిటిషన్‌లో పేర్కొన్నారు.అలాంటప్పుడు అర్హతలేని ఆర్‌కే ఇన్‌ఫ్రాకు సింగిల్ టెండర్ ఎలా ఖరారు చేస్తారని పిటిషనర్ పేర్కొన్నారు. దీంతో ఈ వివాదం ఇప్పటికే రచ్చకెక్కింది.

మార్కెట్‌లోకి హ్యుందాయ్ వెర్నా కొత్త వెర్షన్



హ్యుందాయ్ వెర్నాతో షోరూం నిర్వాహకులు

భవానీపురం (విజయవాడ): కుశలవ హ్యుందాయ్ లబ్బీపేట షోరూంలో హ్యుందాయ్ ది నెక్ట్స్ జనరేషన్ వెర్నా (ఐదోతరం) వెర్షన్‌ను బుధవారం మార్కెట్‌లోకి ప్రవేశపెట్టారు. సంస్థ డైరెక్టర్ చుక్కపల్లి సిద్ధార్థ, జనరల్ మేనేజర్ అబ్దుల్ బాసిత్, సుందరం ఫైనాన్స్ మేనేజర్ ఎస్‌డీఎన్ శ్రీనివాస్, ఎస్‌బీఐ మేనేజర్ డాక్టర్ ప్రసాద్, హెచ్‌డీఎఫ్‌సీ మేనేజర్ ఎ.పవన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చుక్కపల్లి సిద్ధార్థ మాట్లాడుతూ ది నెక్స్‌ట జనరేషన్ వెర్నా 1.6 లీటర్ పెట్రోల్, డీజిల్ ఇంజన్‌తో ఆకర్షణీయమైన ధరల్లో రూ.7.99 – 12.61 లక్షల (ఎక్స్ షోరూం) మధ్య లభిస్తాయన్నారు. ఆకర్షణీయమైన డిజైన్, బెస్ట్ ఇన్ సెగ్మెంట్ ఫీచర్స్, సన్‌రూఫ్, 7.0 ఎవిఎన్, క్రూస్ కంట్రోల్స్, 6 ఎయిర్‌బ్యాగ్స్, వెంటిలేటెడ్ సీట్లు, డైమండ్ కట్ ఎరైవల్స్, ప్రొజక్టెడ్ హెడ్ ల్యాంప్, మూడు ఏళ్ల అన్‌లిమిటెడ్ వారెంటీ, సరికొత్త కలర్స్‌తో అందుబాటులో ఉన్నాయని వివరించారు. వెర్నా కొత్త వెర్షన్ ప్రారంభ ధరలు మొదటి 20,000 వినియోగదారులకు మాత్రమే వర్తిస్తాయని, అనంతరం కొత్త ధరలు నిర్ణయిస్తామని హ్యుందాయ్ కంపెనీ ప్రతినిధులు తెలిపారు. సేల్స్ మేనేజర్ ఎమ్.వెంకటేశ్వరరావు, సేల్స్ కన్సల్టెంట్స్, ఫైనాన్షియర్స్ పాల్గొన్నారు.

ప్రకాశం పంతులు స్ఫూర్తితో రాష్ట్రాభివృద్ధి



పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ప్రకాశం పంతులు మనుమడు గోపాలకృష్ణ

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ప్రభాకర్

ఒంగోలు టౌన్ :

టంగుటూరి ప్రకాశం పంతులు స్ఫూర్తితో రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్ వెల్లడించారు. టంగుటూరి ప్రకాశం పంతులు 146వ జయంతిని బుధవారం ప్రకాశం భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా పనిచేసిన ప్రకాశం పంతులు అనేక సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. నీటికి సంబంధించిన సంస్కరణలతో పాటు భూ సంస్కరణలను ప్రవేశపెట్టి సమర్థంగా అమలు చేశారని కొనియాడారు. స్వాతంత్ర్య పోరాటంలో ముఖ్య భూమిక పోషించారని గుర్తు చేశారు. ప్రకాశం పంతులు కీర్తి దేశం నలుమూలలా వ్యాపించిందన్నారు. అలాంటి ప్రకాశం పంతులును స్మరించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తోందని చెప్పారు. ప్రకాశం పంతులు గొప్ప త్యాగశీలి.. అని కొనియాడారు. ప్రకాశం పంతులు పేరుతో జిల్లాను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ఆయన జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందని పరకాల అభిప్రాయపడ్డారు.

మహోన్నత వ్యక్తి ప్రకాశం పంతులు : మంత్రి శిద్దా

టంగుటూరి ప్రకాశం పంతులు మహోన్నత వ్యక్తి.. అని రాష్ట్ర అటవీశాఖ మంత్రి శిద్దా రాఘవరావు కొనియాడారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన ఆయన అంచెలంచెలుగా ఎదిగి ఉన్నత పదవులు అధిరోహించారని గుర్తు చేశారు. న్యాయవాద వృత్తితో పాటు ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా పనిచేశారన్నారు. సమర్థ నాయకుడిగా పేరుపొందారని శిద్దా వివరించారు.

ప్రకాశం పంతులు విగ్రహానికి నివాళులు

టంగుటూరి ప్రకాశం పంతులు 146వ జయంతిని పురస్కరించుకొని ప్రకాశం భవనంలోని ఆయన విగ్రహానికి ప్రజాప్రతినిధులు, అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్, మంత్రి శిద్దా రాఘవరావు, జిల్లా పరిషత్ చైర్మన్ ఈదర హరిబాబు, శాసనమండలి సభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, యండపల్లి శ్రీనివాస రెడ్డి, సంతనూతలపాడు శాసన సభ్యుడు ఆదిమూలపు సురేష్, కొండపి శాసనసభ్యుడు డాక్టర్ డోలా బాలవీరాంజనేయస్వామి, కలెక్టర్ వి.వినయ్‌చంద్, జాయింట్ కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి ఉన్నారు. కార్యక్రమంలో భాగంగా టంగుటూరి ప్రకాశం పంతులు మనవడు గోపాలకృష్ణ, స్వాతంత్ర్య సమరయోధుడు అశ్వద్ధ నారాయణలను ఘనంగా సత్కరించారు.

కార్యక్రమాల్లో అడిషనల్ ఎస్పీ ఉదయరాణి, కలెక్టరేట్ పరిపాలనాధికారి రాజ్యలక్ష్మి, సీపీఓ కేటీ వెంకయ్య, జెడ్పీ సీఈఓ బీవీ సాయికుమారి, డీఆర్‌డీఏ పీడీ ఎంఎస్ మురళి, డ్వామా పీడీ పోలప్ప, ఏపీఎంఐపీ పీడీ రవీంద్ర, వ్యవసాయశాఖ జేడీ మురళీకృష్ణ, పశుసంవర్థకశాఖ జేడీ రవీంద్రనాథ్‌ఠాగూర్, ఎస్‌డీసీ నరసింహులు, ప్రాజెక్ట్స్ ఎస్ఈ రెడ్డయ్య, డీఎంహెచ్‌ఓ యాస్మిన్, బీసీ సంక్షేమాధికారి లక్ష్మీదుర్గ, బీసీ కార్పొరేషన్ అధికారి నాగేశ్వరరావు, ఎన్ఐసీ డీఐఓ వెంకటసుబ్బయ్య, ఉద్యానశాఖ ఏడీ హరిప్రసాద్, ట్రాన్స్‌కో ఎస్ఈ సుబ్బరాజు, కలెక్టరేట్‌కు చెందిన పలు సెక్షన్ల సూపరింటెండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

మహోన్నతుడు ప్రకాశం పంతులు



ప్రకాశం పంతులు విగ్రహం వద్ద పరకాల, మంత్రి శిద్దా, ఎమ్మెల్యే సురేష్, ఎమ్మెల్సీ కరణం



అతిథులను ఆహ్వానిస్తున్న విద్యార్థినులు

నాగులుప్పలపాడు : దేశం కోసం జీవితాన్నే త్యాగం చేసిన మహోన్నతుడు టంగుటూరి ప్రకాశం పంతులని ఏపీ ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్ అన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు 146వ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆయన స్వగ్రామం వినోదరాయునిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మూడేళ్ల నుంచి ప్రభుత్వం ఏటా ప్రకాశం పంతులు జయంతిని జరుపుతోంది. ఈ నేపథ్యంలో బుధవారం ప్రకాశం పంతులు 146వ జయంతిని సంతనూతలపాడు శాసనసభ్యుడు డాక్టర్ ఆదిమూలపు సురేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరకాల ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వినోదరాయునిపాలెం ఎంతో విశిష్టతతో కూడుకున్నదని, ఈ గ్రామాన్ని చూస్తుంటే పుణ్య స్థలానికి వచ్చినంత ఆనందంగా ఉందన్నారు. ప్రేరణ, ఆదర్శం, మార్గదర్శిగా నడవాలంటే ఎంతో కష్టంతో కూడుకున్నదని, అలాంటి ప్రేరణ పొందేందుకు రూ.5 లక్షలతో ప్రకాశం పంతులు కాంస్య విగ్రహాన్ని నిర్మించినట్లు చెప్పారు. మంత్రి శిద్దా రాఘవరావు మాట్లాడుతూ టంగుటూరి వంటి మహనీయులు పుట్టిన గడ్డ మీద తాను కూడా జన్మించడం ఆనందంగా ఉందన్నారు. సంతనూతలపాడు శాసనసభ్యుడు ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ టంగుటూరి వంటి మహనీయుడిని కన్న వినోదరాయినిపాలెం ఎంతో గొప్పదన్నారు. అలాంటి వ్యక్తి జీవితం పిల్లలకు ఎప్పుడూ ప్రేరణగా ఉండేలా ఉపాధ్యాయులు బోధించాలని సూచించారు. కలెక్టర్ వినయ్‌చంద్ మాట్లాడుతూ టంగుటూరి వంటి మహనీయుడు పుట్టిన ఊరిలో గ్రామం మెత్తాన్ని స్మార్ట్ విలేజ్‌గా తీర్చిదిద్దేందుకు పూర్తిస్థాయి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. తొలుత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రకాశం కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రదర్శించిన కళానృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. జెడ్పీ చైర్మన్ ఈదర హరిబాబు, ఎమ్మెల్సీ కరణం బలరామకృష్ణమూర్తి, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బీఎన్ విజయ్‌కుమార్, జెడ్పీటీసీ సభ్యురాలు షేక్ ఇమాంబీ, ఎంపీపీ వీరయ్య చౌదరి, ఆర్‌డీవో కమ్మ శ్రీనివాసరావు, డీఎస్పీ శ్రీనివాసరావు, విగ్రహశిల్పి వడియార్, తహసీల్దార్ జి.సుజాత, ఎంపీడీవో షేక్ సిరాజ్, ప్రకాశం పంతులు మనుమడు గోపాలకృష్ణ, సర్పంచి తోట శ్రీనివాసరావు పాల్గొన్నారు.


సైకిల్ నుంచి పడి వ్యక్తి మృతి

కొమరోలు : రాత్రి సమయంలో సైకిల్‌పై ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యంలో కిందపడి తీవ్రంగా గాయపడిన వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన మండలంలోని సర్విరెడ్డిపల్లి రోడ్డులో బుధవారం ఉదయం వెలుగు చూసింది. అందిన వివరాల ప్రకారం.. సర్విరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కుమార్ల వెంకట సుబ్బయ్య (46) మంగళవారం సాయంత్రం కొమరోలుకు సైకిల్‌పై వెళ్లాడు. కొమరోలులో పనిముగించుకుని పొద్దుపోయిన తర్వాత వెంకటసుబ్బయ్య సర్విరెడ్డిపల్లికి సైకిల్‌పై వస్తుండగా చెరువు సమీపంలోని రోడ్డు పక్కన పడిపోయాడు. రాత్రి వేళ కావడంతో ఆయన్ను ఎవరూ గమనించలేదు. ఉదయం స్థానికులు వెంకట సుబ్బయ్య మృతదేహాన్ని గుర్తించి బంధువులకు సమాచారం ఇచ్చారు. ఇదే రోడ్డులో ఏడాది కిందట వెంకట సుబ్బయ్య కుమారుడు గురుప్రసాద్ మోటర్ సైకిల్‌పై ఇంటికి వెళ్తూ ప్రమాదవశాత్తు కిందపడి తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. మృతుడు వెంకట సుబ్బయ్యకు భార్య వెంకట లక్ష్మమ్మ ఉన్నారు.



వెంకట సుబ్బయ్య మృతదేహం

బ్యాంకు అధికారినంటూ మోసం



డబ్బులు డ్రాచేసినట్లు వచ్చిన మెసేజ్, బ్యాంకు స్టేట్‌మెంట్

కురిచేడు:

బ్యాంకు అధికారినంటూ ఫోన్ చేసి ఓ అమాయకుడి ఖాతా వివరాలు తెలుసుకుని నగదు కాజేసిన ఘటన బుధవారం కురిచేడులో వెలుగు చూసింది. బాధితుడు బ్యాంకు మేనేజర్, పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి కథనం ప్రకారం.. సోనుగోండ్ అనే యువకుడు ఉత్తర్‌ప్రదేశ్ నుంచి బతుకుదెరువు కోసం కురిచేడు వచ్చి పానీపూరి అమ్ముకుని జీవనం సాగిస్తున్నాడు. సోనుగోండ్‌కు అపరిచిత వ్యక్తి ఫోన్ మంగళవారం ఫోన్ చేశాడు. తాను బ్యాంకు అధికారినని, నీ ఖాతా నంబర్, ఇతర వివరాలు చెప్పాలని కోరారు. ఎందుకని బాధితుడు ప్రశ్నించగా ఖాతా అప్‌గ్రేడ్ చేసేందుకని చెప్పాడు. ఏటీఎం నంబర్‌తో పాటు కార్డు వెనుక ఉన్న నంబర్ చెప్పించుకున్నాడు. ఆ తర్వాత అదే రోజులు నాలుగు దఫాలుగా రూ.25 వేలు ఓలామనీ బ్యాంకుకు ట్రాన్స్‌ఫర్ చేసుకున్నాడు. మిగిలిన రూ.2 వేల నగదును బుధవారం డ్రా చేసుకున్నాడు. ఈ విషయమై బాధితుడు బ్యాంకు మేనేజర్‌కు ఫిర్యాదు చేశాడు. ఆయన సూచన మేరకు పోలీసులకు కూడా ఫిర్యాదు చేశాడు.

భవిష్యం

మేషం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. సన్నిహితుల నుంచి సహాయం. వాహనయోగం. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

వృషభం: రుణయత్నాలు. ఆకస్మిక ప్రయాణాలు. బంధువులతో స్వల్ప వివాదాలు. వ్యాపార, ఉద్యోగాలలో చికాకులు. ఆరోగ్యభంగం.



మిథునం: దూర ప్రయాణాలు. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. వ్యాపారాలు నిదానంగా సాగుతాయి. ఉద్యోగులకు గందరగోళం. దైవదర్శనాలు

కర్కాటకం: పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. ఆర్థిక ప్రగతి. చేపట్టిన కార్యక్రమాలు సాఫీగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు పదోన్నతులు.

సింహం: ప్రయాణాలు. రుణయత్నాలు. పనులలో జాప్యం. బంధువులు, మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆరోగ్యభంగం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

కన్య: పనులు సకాలంలో పూర్తి. సంఘంలో గౌరవం. ఇంటర్వ్యూలు అందుతాయి. ఉద్యోగులకు పదోన్నతులు. వ్యాపారాలు లాభిస్తాయి.

తుల: ప్రయాణాలు వాయిదా. శ్రమాధిక్యం. పనులు మందగిస్తాయి. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపారాలు సామాన్యమే. ఉద్యోగులకు ఆకస్మిక మార్పులు.

వృశ్చికం: ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు. వ్యాపారాలు పుంజుకుంటాయి. బంధువుల కలయిక. విందు వినోదాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు.

ధనుస్సు: పాతమిత్రుల కలయిక. ఇంటర్వ్యూలు అందుతాయి. ఆసక్తికరమైన సమాచారం. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహంగా సాగుతాయి.

మకరం: కుటుంబంలో చికాకులు. బంధువుల నుంచి ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఖర్చులు. ఉద్యోగ, వ్యాపారాలలో మార్పులు ఉండవచ్చు.

కుంభం: వ్యవహారాలు నిరాశ కలిగిస్తాయి. దూరప్రయాణాలు. అనుకోని ధనవ్యయం. ఉద్యోగులకు పనిభారం. వ్యాపారాలు మందగిస్తాయి. సోదరుల కలయిక.

మీనం: పనులలో విజయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. ఒక సమాచారం సంతోషం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాలు మరింత ఉత్సాహంగా సాగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు

ఎమర్జన్సీ సర్వీసులు

పోలీస్ కంట్రోల్‌రూం	100
ఉమెన్ హెల్ప్‌లైన్	1091
ఫైర్ స్టేషన్	101 , 08592-231101
చైల్డ్‌లైన్	1098
అత్యవసర వైద్యసహాయం	108
ప్రాథమిక వైద్య సలహా కోసం	104
కరెంట్ కాల్ సెంటర్	08592-283174
ఎలక్ట్రిసిటీ ఫిర్యాదుల విభాగం	1912
ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయం ఫిర్యాదుల విభాగం	08592-233072, 234351
రైల్వే ఎంక్వయిరీ	139
ఆర్టీసీ ఎంక్వయిరీ	08592-32676 లేదా 9959225704

ఒంగోలు నగరంలోని హాస్పిటల్స్

సంఘమిత్ర హాస్పిటల్	08592-234599
వెంకట రమణా నర్సింగ్‌హోం	08592-282729
అమృత హార్ట్ హాస్పిటల్	08592-234419
ప్రసాద్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్	08592-232002
నల్లూరి నర్సింగ్‌హోం	08592-233006
విజయ హాస్పిటల్	08592-221221
హెచ్‌సీజీఎంఎన్‌ఆర్ క్యాన్సర్ హాస్పిటల్	9515125354
రిమ్స్	08592-233309
శ్రీసాయిధీరజ్ నర్సింగ్‌హోం	08592-223434
కార్తికేయ కార్డియాక్ సెంటర్	08592-233111
చందమామ పిల్లల వైద్యశాల	08592-223036
మానస తల్లీపిల్లల వైద్యశాల	08592-220889
సాయివీణ చిల్డ్రన్స్ హాస్పిటల్	08592-282087
అమ్మ చిల్డ్రన్స్ హాస్పిటల్	08592-231473
రవి చిన్న పిల్లల వైద్యశాల	08592-230900
దుర్గానర్సింగ్‌హోం	08592-282869
లైఫో హాస్పిటల్స్	9160905690
నామినేని దంత వైద్యశాల	08592-283122
గౌతమి దంత వైద్యశాల	9848674903
సీవీఆర్ దంత వైద్యశాల	08592-282285
గుమ్మడి చెస్ట్‌హాస్పిటల్	08592-234474
విజయ వైద్యశాల	08592-223332
శ్రీలహరి స్పీచ్ అండ్ హియరింగ్ క్లినిక్	08592-650566
శ్రీఆయుష్ ఆయుర్వేద సూపర్‌స్పెషాల్టీ హాస్పిటల్	08592-283503
శ్రీ వెంకటేశ్వర ఫిజియోకేర్ హాస్పిటల్	9059531277

నగరపాలక సంస్థ, నగర పంచాయతీ కమిషనర్‌లు

ఒంగోలు కమిషనర్	ఎస్.వెంకటకృష్ణ	9849905839
కందుకూరు	ఎ.వెంకటేశ్వర్లు	9849907336
మార్కాపురం	ఎస్‌కె.ఫజులుల్లా	9849907259
చీరాల	బ్రహ్మయ్య	9849907327
చీమకుర్తి	ఎ.ఆదినారాయణ	9849905839
గిద్దలూరు	ఎ.శంకరరావు	8978382340
అద్దంకి	సీహెచ్.మల్లీశ్వరరావు	8008559293
కనిగిరి	కె.వి.పద్మావతి	8978083453

కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్స్

ఏపీటెక్ కంప్యూటర్ ఎడ్యుకేషన్-	235098
క్యాట్ సెంటర్-	08592-310052, 9441010582
కంప్యూటర్ కేర్ సెంటర్-	235714
సాఫ్ట్‌వేర్ సొల్యూషన్ ఇంటిగ్రేటెడ్-	233802
బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్-	234831, 230831, 227831, 233412
ఐ.ఎస్.టి. కంప్యూటర్ ఎడ్యుకేషన్-	280177
నెట్‌లాజిక్-	282588
అమూల్య ఇన్ఫోటెక్-	08592-224422, 98483 50379
గేట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్-	08592-329627
క్రియేటివ్ కంప్యూటర్ స్పేస్-	98853 96708, 99898 07708
మార్ష కంప్యూటర్స్-	08592-234867, 98851 65867, 92464 61741
నిట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ అండ్ ట్రెనింగ్ సెంటర్-	08592- 645478, 92464 63200

పిరమిడ్ కేంద్రం

పిరమిడ్ స్పిరిచ్యువల్ కేంద్రం-	94406 22244

పోలీసు అధికారులు

జిల్లా ఎస్పీ	9440627100 లేదా 286100
జిల్లా అదనపు ఎస్పీ	9440627101
ఒంగోలు డీఎస్పీ	9440627118
ఒంగోలు వన్‌టౌన్ సీఐ	08592-232333 లేదా 9440627119
ఒంగోలు టూటౌన్ సీఐ	08592-32674 లేదా 9440627121
ఒంగోలుతాలూకా సీఐ	0859-232407 లేదా 9440627122
ఒంగోలు జీఆర్‌పీ సీఐ	9440904870
కొత్తపట్నం ఎస్సై	9440627123
ఒంగోలు ట్రాఫిక్ సీఐ	9440627135
ఒంగోలు సీసీఎస్ డీఎస్పీ	9440627134
మహిళా పీఎస్ డీఎస్పీ	9440627169
ఒంగోలు రూరల్ సీఐ	9440627124
అవినీతి నిరోధకశాఖ డీఎస్పీ	1503, 9440446189
మెరైన్ సీఐ	8978574818

కంటి వైద్యశాలలు

అరవింద కంటివైద్యశాల	08592-228953
మోడరన్ కంటి వైద్యశాల	08592-220522
చీమకుర్తి కంటి వైద్యశాల	08592-232221
శ్రీమన్నారాయణ కంటి వైద్యశాల	08592-232021
సీ ఐ హాస్పిటల్	9703459347
శ్రీ రమణ కంటి వైద్యశాల	08592-232441
సిద్దార్థ కంటి వైద్యశాల	9848515535
యామిని ఐ కేర్	08592-282848
ఎల్‌వీ ప్రసాద్ ఐ వైద్యశాల(బీ.పేట)	9502659299

కంప్యూటర్ హార్డ్‌వేర్ సర్వీసింగ్

షేక్ రఫీ-	98493 87921
రెడ్డి, ఎన్.ఎల్.-	98667 14197
పీఎల్ నరేంద్రకుమార్-	98850 68186, 98499 76993
పి.వెంకట్ -	93933 85262
ఆనంద్-	92477 0277
సిహెచ్ వీరబ్రహ్మం-	9160444095
దిలీప్.షేక్-	98853 96708
పి.శ్రీనివాస్-	99851 75919
అభి కంప్యూటర్స్, సేల్స్ అండ్ సర్వీస్-	92464 66026
వరుణ్ కంప్యూటర్స్, సేల్స్ అండ్ సర్వీస్-	9390967636 8019364440

పది ప్రాంతాల్లో వర్షాలు

ఒంగోలు టౌన్ : జిల్లాలోని పది ప్రాంతాల్లో బుధవారం వర్షపాతం నమోదైంది. ప్రాంతాల వారీగా నమోదైన వర్షపాతం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. సంతమాగులూరు 40.2, మార్టూరు 15.4, ఒంగోలు 14.2, పర్చూరు 14.0, కొత్తపట్నం 7.0, మద్దిపాడు 6.0, అద్దంకి 2.2, బల్లికురవ 4.2, చినగంజాం 6.2, కారంచేడులో 4.2 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. ఆగస్టులో 107 మిల్లీమీటర్ల సగటు వర్షానికిగాను ఇప్పటి వరకు 110.4 మిల్లీమీటర్లుగా నమోదైంది.

డీడీ భరత్‌కుమార్‌కు జేడీగా పదోన్నతి

ఒంగోలు టౌన్: జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి కార్యాలయంలో డిప్యూటీ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న జి.భరత్‌కుమార్‌కు సర్వశిక్షా అభియాన్ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయంలో జాయింట్ డైరెక్టర్‌గా పదోన్నతి కల్పిస్తూ ఆ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. డిప్యూటీ డైరెక్టర్‌గా భరత్‌కుమార్ 2014 నవంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఆ సమయంలో అప్పటి జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి మూర్తి అనారోగ్యంతో సెలవు పెట్టినప్పుడు, ఆ తర్వాత మరణించినప్పుడు కొంతకాలం భరత్‌కుమార్ ఇన్‌చార్జి ముఖ్య ప్రణాళికాధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఆయనకు జాయింట్ డైరెక్టర్‌గా పదోన్నతి కల్పించడంతో పాటు ఇబ్రహీంపట్నంలోని సర్వశిక్షా అభియాన్ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయంలో నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

బుల్లితెర

W

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	నిరీక్షణ
ఉ.07.00	న్యూస్ 360
ఉ.07.30	కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00	రీజనల్ న్యూస్
ఉ.09.30	మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00	మనసులో మాట
ఉ.11.30	పొలిటికల్ కారిడార్
మ.02.30	డాక్టర్స్ టైమ్
సా.04.30	మార్గం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
రా.07.30	పొలిటికల్ కారిడార్
రా.08.00	ఫోర్త్ ఎస్టేట్
రా.09.00	న్యూస్ 360
రా.09.30	మ్యాగజీన్ స్టోరీ
రా.10.30	స్క్రీన్‌ప్లే
రా.11.30	న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 బామ్మ బాట బంగారు బాట
ఉ.09.30 మౌనరాగం
మ.12.00 పెళ్ళాంతో పనేంటి
మ.03.00 మా అన్నయ్య బంగారం
రా.09.00 నిన్నే ప్రేమిస్తా




మూవీస్ నౌ
ఉ.07.15 ఇమ్మోర్టల్స్
ఉ.08.55 స్పిసిస్
ఉ.10.45 చైల్డ్స్ ప్లే 2
మ.02.30 టుమారో నెవర్ డైస్
రా.10.50 సూపర్‌మ్యాన్ 3




హెచ్‌బీవో
ఉ.10.49 ఎక్స్‌ఎక్స్‌ఎక్స్
మ.12.55 ద డార్క్ నైట్
మ.03.26 ఘోస్ట్ షిప్
సా.04.56 ద హ్యాంగోవర్-2
రా.11.26 ద రింగ్



స్టార్ గోల్డ్
ఉ.07.05 ఇన్‌సైడియస్
మ.12.45 గోల్‌మాల్ 3
మ.03.50 తక్దీర్‌వాలా
సా.06.55 జాలీ ఎల్.ఎల్.బి.2
రా.10.00 దబాంగ్ 2



మా మూవీస్
ఉ.07.00 హ్యాపీ హ్యాపీగా
ఉ.09.00 రామదండు
మ.12.00 కరెంట్
మ.03.00 చారులత
సా.05.00 దేశముదురు



జీ సినిమా
ఉ.08.24 మాణిక్య
ఉ.11.27 మర్డ్
మ.02.57 అపరిచిత్: ద స్ట్రేంజర్
రా.09.00 రివాల్వర్ రాజా
రా.11.55 క్షత్రియ ద ఫైటర్

ప్రకాశం వాతావరణం

గరిష్టం : 34.7° | కనిష్టం : 26.1°

నేడు : ఒకటి రెండు చోట్ల వర్షం పడవచ్చు. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. బలమైన గాలులు వీస్తాయి.
గరిష్టం 33 డిగ్రీలు, కనిష్టం 26 డిగ్రీలు.

రేపు : అక్కడక్కడా జల్లులు పడవచ్చు. బలమైన గాలులు వీయవచ్చు. ఆకాశం మేఘావృతమై ఉంటుంది.
గరిష్టం 33 డిగ్రీలు, కనిష్టం 26 డిగ్రీలు.

శనివారం : ఒకటి రెండు చోట్ల జల్లులు పడవచ్చు. గాలులు వీయవచ్చు. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది.
గరిష్టం 32 డిగ్రీలు, కనిష్టం 25 డిగ్రీలు.

తిరుమల సమాచారం



తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టుమెంట్లు నిండాయి.
సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :
గదుల వివరాలు:

ఉచిత గదులు	–	3 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు	–	7 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు	–	15 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు	–	5 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	–	250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం	–	150 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	200 ఖాళీ ఉన్నాయి

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ

సాక్షి

మన ఒంగోలు

5 ప్రకాశం | గురువారం | ఆగస్టు | 24 | 2017

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : ఒంగోలు - శ్రీనివాసరావు : 9705347541 ; ఒంగోలు టౌన్ - కిషోర్ : 9705347546 ; ఒంగోలు క్రైం - మాల్యాద్రి : 9951760678 ; ఒంగోలు సెంట్రల్ - సువర్ణరాజు : 9063790999 ; ఒంగోలు టూటౌన్ - ఏడుకొండలు : 9618874024 ; ఒంగోలు అర్బన్ - రామకృష్ణ : 8520084565 ; ఒంగోలు కల్చరల్ - ఎంవీఎస్ శాస్త్రి : 9948409528; ఒంగోలు రూరల్ - కరుణాకర్ : 9959590335 ; కొత్తపట్నం - వెంకట్రావు : 9963873908



ప్రకాశం పంతులు ఆదర్శనీయుడు



ప్రకాశం పంతులు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న అధికారులు



సీవీఎన్ రీడింగ్ నివాళులర్పిస్తున్న నేతలు

డీఆర్‌ఓ ప్రభాకరరెడ్డి

దేవరంపాడు(ఒంగోలు రూరల్): నేటి యువత ప్రకాశం పంతులను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి ప్రభాకరరెడ్డి అన్నారు. మండల పరిధిలోని దేవరంపాడు సమీపంలోని ఉప్పు సత్యాగ్రహ విజయస్థూపంవద్ద ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి ఉత్సవాలను ప్రభుత్వాధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్‌ఓ మాట్లాడుతూ ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో రెవెన్యూ మంత్రిగా పనిచేసి రెవెన్యూ వ్యవస్థలో అనేక మార్పులు తీసుకువచ్చారన్నారు. ఈ మార్పుల వల్లే రెవెన్యూ వ్యవస్థ ప్రజలకు దగ్గరైందన్నారు. జమిందారీ వ్యవస్థ రద్దు చేసిన ఘనత ప్రకాశం పంతులదేనన్నారు. ప్రకాశం పంతులు ధైర్యసాహసాలతో బ్రిటీష్ పాలకులకు ఎదురొడ్డిపోరాడిన ధీశాలి అని కొనియాడారు. ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా, వెంకటేశ్వర విశ్వవిద్యాలయం, ఆంధ్రా యూనివర్సిటీ ఏర్పాటు చేసిన ఘనత ఆయనదేనన్నారు. ఉప్పు సత్యాగ్రహం శిబిరం వద్ద ఉన్న సమస్యలను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి అన్నపూర్ణ మాట్లాడుతూ ఉప్పు సత్యాగ్రహ విజయస్థూపం విజయానికి చిహ్నం అన్నారు. ఆ మహనీయుల త్యాగాలను గుర్తుపెట్టుకుని నేటి యువత ఆచరించాలన్నారు. అనంతరం ఎంపీడీఓ ఎం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా ఈ ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. తొలుత విజయస్థూపం వద్ద జాతీయ జెండాను డీఆర్వో ఆవిష్కరించారు. అనంతరం ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం అధికారులు దేవరంపాడు గ్రామానికి చేరుకుని స్వాతంత్ర్య సమరయోధుడు సాగి విజయ రామరాజు విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసి అన్నపూర్ణ, తహశీల్దార్ శశికుమార్, మండల స్పెషలాఫీసర్ రవికుమార్, డిప్యూటీ ఈఓ ఎ.దయానందం, ఈఓఆర్డీ ఎ.బాలచెన్నయ్య, ఏపీఎం విజయకుమారి, ఉలిచి జెడ్పీహెచ్‌ఎం కాశీవిశ్వేశ్వర శర్మ, ఆర్ఐ వేణు, ఎంపీటీసి సుబ్బరావమ్మ పాల్గొన్నారు.

ఒంగోలు: స్థానిక లాయరుపేట రైతుబజార్ వద్ద ఉన్న ప్రకాశం పంతులు విగ్రహానికి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు పులి వెంకట కృష్ణారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విన్నకోట సురేష్‌బాబు, పేర్ల సుబ్బన్న, బొద్దులూరి ఆంజనేయులు, నన్నెపోగు సుబ్బారావు పాల్గొన్నారు. నగర కమిటీ అధ్యక్షుడు మల్లిశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రకాశం పంతులకు నివాళులర్పించారు. రాష్ట్ర కార్యవర్గసభ్యుడు గోలి నాగేశ్వరరావు, తాటి రామచంద్రరావు, కరీం, టి.రామచంద్రరావు, తిరుమలశెట్టి రాము పాల్గొన్నారు. స్థానిక శ్రీసూర్య విద్యానికేతన్‌లో ప్రకాశం పంతులు జయంతి వేడుకలు నిర్వహించారు. కరస్పాండెంట్ రామాల వెంకట రామిరెడ్డి, అకడమిక్ డైరెక్టర్ బీఎస్‌ఆర్ శాస్త్రి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విజయస్థూపం వద్ద జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న డీఆర్వో ప్రభాకరరెడ్డి

డీసీసీ కార్యాలయంలో..

ఒంగోలు సబర్బన్: ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు డీసీసీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్రానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. పార్టీ నాయకులు గాదె లక్ష్మా రెడ్డి, పాశం వెంకటేశ్వర్లు, రామస్వామి, ఎస్కే రసూల్, పైడి యుగంధర్, తెలగలపూడి బుజ్జి, చెన్నయ్య పాల్గొన్నారు.

ఒంగోలు కల్చరల్: ఏపీ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ జిల్లా కో ఆర్డినేటర్ కె. కుసుమకుమారి ఆధ్వర్యంలో స్థానిక లాయరుపేట రైతు బజారు వద్ద ఉన్న ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పొన్నలూరి శ్రీనివాస ఫణి, గూడ రామ్మోహన్, ఎస్ఏటి రాజేష్, లక్కరాజు కామేష్ , సుజాత పాల్గొన్నారు. బ్రాహ్మణ సేవాసమితి ఆధ్వర్యంలో ప్రకాశం జయంతిని నిర్వహించారు. సమితి అధ్యక్షుడు సీవీఎల్ సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శి ధేనువకొండ వెంకట సుబ్బయ్య, కోశాధికారి మునిపల్లె వెంకట సుబ్రహ్మణ్య శర్మ, సముద్రాల భీమశంకర శాస్త్రి పాల్గొన్నారు. సీవీఎన్ రీడింగ్ రూంలో క్లబ్ ప్రత్యేకాధికారి ఈదుపల్లి గురునాథరావు ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసారు. ఎం సత్యనారాయణ, రావి వెంకట సుబ్బారావు, కృష్ణ ఫర్, గొర్రెపాటి సురేష్, మిరియం రాంబాబు, పల్నాటి నాగేశ్వరరావు పాల్గొన్నారు.



విద్యార్థుల నృత్య ప్రదర్శన



ప్రకాశం పంతులు విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ కృష్ణారెడ్డి

ప్రకాశం పంతులను స్ఫూర్తిగా తీసుకోవాలి

ఒంగోలు అర్బన్ : భరతమాత ముద్దు బిడ్డ టంగుటూరి ప్రకాశం పంతులు అని వైఎస్సార్ సీపీ నేతలు కొనియాడారు. ప్రకాశం పంతులు 146వ జయంతిని వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు శింగరాజు వెంకట్రావు ఆధ్వర్యంలో పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వెంకట్రావు మాట్లాడుతూ ప్రకాశం పంతులు మన జిల్లావాసి కావడం గర్వించదగ్గ విషయమన్నారు. అనంతరం మంగమూరుడొంక వద్ద ఉన్న ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు గంగాడ సుజాత, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు ఓబుల్‌రెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కటారి శంకర్, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు డీఎస్ క్రాంతికుమార్, పల్లా అనూరాధ, అరుణ, చిన్నపురెడ్డి అశోక్‌రెడ్డి, మీరావలి, యశ్వంత్‌వర్మ, వల్లెపు మురళి, నాయకులు పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న నేతలు

26న కావేరి పుష్కర ప్రాశస్త్యం గ్రంథావిష్కరణ

ఒంగోలు కల్చరల్: కావేరి నది పుష్కర ప్రాశస్త్యం గ్రంథావిష్కరణ కార్యక్రమాన్ని ఈ నెల 26వ తేదీ శనివారం సాయంత్రం 6.30 గంటలకు స్థానిక లాయరుపేట షిర్డీ సాయి మందిరంలో నిర్వహించనున్నట్లు గ్రంథకర్త, సనాతన ధార్మిక సంఘ రాష్ట్ర అధ్యక్షుడు స్వయంపాకుల యలమందల కోటేశ్వరశర్మ తెలిపారు. కార్యక్రమానికి ఆర్‌డీఓ కె. శ్రీనివాసరావు అధ్యక్షత వహిస్తారు. దత్తాత్రేయ మహాసంస్థాన పీఠాధిపతి రామప్రసన్నానంద సరస్వతీ స్వామి గ్రంథావిష్కరణ చేస్తారు.

డాక్టర్ గంజాం శ్రీనివాసమూర్తి, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ జిల్లా కో ఆర్డినేటర్ కె. కుసుమకుమారి ముఖ్యఅతిథులుగా హాజరవుతారు. ఆధ్యాత్మికాభిలాషులు పెద్దసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

ప్రభుత్వం నిర్ణయంపై ఆర్‌ఎంపీల సంఘం హర్షం

ఒంగోలు సెంట్రల్ : ఆర్‌ఎంపీలు, పీఎంపీలను గుర్తించి వారికి చట్టబద్ధమైన హక్కులను కల్పించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై జిల్లా ప్రజా వైద్యుల సంక్షేమ సంఘం హర్షం తెలిపింది. స్థానిక ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సంఘ అధ్యక్షుడు వై నాగేశ్వరరావు, కార్యదర్శి ఎన్ నాగేశ్వరరావు, కోశాధికారి సీహెచ్‌వీ రాఘవరావు, ఉపాధ్యక్షుడు ఎం కృష్ణారెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రకాశరావు పాల్గొన్నారు.

జెడ్పీ సీఈఓగా గిరీశ్వర్

ఒంగోలు : జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా టి.కైలాష్ గిరీశ్వర్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్. జవహర్ రెడ్డి జీఓ ఆర్‌టీ నంబర్ 567తో ఉత్తర్వులు జారీచేశారు. ప్రస్తుతం సామర్లకోట ఎక్స్‌టెన్షన్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్‌గా ఈయన పనిచేస్తున్నారు. సాధారణ బదిలీల్లో భాగంగా సీఈఓగా విధులు నిర్వహిస్తున్న బాపిరెడ్డి బదిలీ అయ్యారు. అనంతరం డిప్యూటీ సీఈఓ సాయికుమారి ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తూ వస్తున్నారు. తాజాగా ఖాళీగా ఉన్న సీఈఓ స్థానంలో గిరీశ్వర్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

బీఈడీ కోర్సుకు దరఖాస్తుల ఆహ్వానం

ఒంగోలు కల్చరల్ : ఆంధ్రా యూనివర్శిటీ స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ నిర్వహించే రెండేళ్ల బీఈడీ దూరవిద్య కోర్సుకు దరఖాస్తులను అపరాధ రుసుం లేకుండా గురువారంలోగా అందజేయవచ్చని సీఎస్‌ఆర్ శర్మ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. రూ.300 అపరాధ రుసుంతో సెప్టెంబర్ 1లోగా దరఖాస్తులు అందజేయవచ్చన్నారు. సెప్టెంబర్ 9న అర్హత పరీక్ష జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రాథమిక, ప్రాథమికోన్నత విద్యాసంస్థల్లో ఈ ఏడాది జూన్‌కు కనీసం రెండేళ్ల సర్వీసు పూర్తిచేసిన ఉపాధ్యాయులు ఈ కోర్సుకు అర్హులని వివరించారు. అర్హత పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక జరుగుతుందన్నారు. దరఖాస్తు ఫారాలతోపాటు ఇతర వివరాల కోసం శర్మ కళాశాలలోని ఏయూ స్టడీసెంటర్‌లో సంప్రదించాలని, 94401 47387 నంబరు ద్వారా వివరాలను పొందవచ్చని తెలిపారు.

బోరు బాంబ్

▶ మొదటి పేజీ తరువాయి

గుర్తించారు. మూడు రోజుల వ్యవధిలో వాటిలో 152 బోరు బావులను ఆదివారం నాటికి మూసివేయించారు. మరో 46 బోరు బావులు అండర్ ప్రాసెస్‌లో ఉన్నాయి.

ఒంగోలు రెవెన్యూ డివిజన్ పరిధిలో 83 బోరు బావులను గుర్తించగా, ఇప్పటి వరకు 53 బోరు బావులను మూసివేయించగా, మరో 30 అండర్ ప్రాసెస్‌లో ఉన్నాయి. మార్కాపురం డివిజన్‌లో 58 బోరు బావులను గుర్తించగా, ఇప్పటి వరకు 42 బోరు బావులను మూసివేయించగా, మరో 16 అండర్ ప్రాసెస్‌లో ఉన్నాయి. కందుకూరు డివిజన్‌లో 57 బోరు బావులను గుర్తించగా 57 బోరు బావులను మూసి వేయించారు. గుంటూరు జిల్లా వంటి సంఘటనలు జిల్లాలో జరగకుండా ఉండేందుకు యంత్రాంగం వెంటనే స్పందించి పెద్ద సంఖ్యలో బోరు బావులను మూసివేయించినా జిల్లా ప్రజలు మాత్రం భయాందోళనలు చెందుతూనే ఉన్నారు. ఎక్కడైనా బోరు బావి మూసివేయకుండా వదిలేస్తే అక్కడకు తమ పిల్లలు వెళ్లి ప్రమాదవశాత్తు పడతారేమోనని ఆందోళనకు గురవుతున్నారు.

నీరు పడకుంటే అంతే..

రైతులు తమ పంట పొలాలకు నీరు పెట్టుకునేందుకు విచ్చలవిడిగా బోరు బావులను తవ్వించుకున్నారు. అనేక ప్రాంతాల్లో నీరు పడకపోవడంతో రైతులు తీవ్ర నిరుత్సాహానికి గురయ్యేవారు. ఒకవైపు డబ్బు ఖర్చు, ఇంకోవైపు నీరు పడకపోవడంతో వాటిని పూడ్చకుండా అలాగే వదిలేశారు. అలా వదిలేసిన బోరు బావుల వద్దకు ఎవరైనా చిన్న పిల్లలు వెళ్లి ప్రమాదవశాత్తు పడితే ప్రాణాలతో బయటపడటం కష్టమే. రైతులు నిర్లక్ష్యంగా బోరు బావులను పూడ్చి వేయకుండా వదిలేయడం కూడా చిన్నారుల ప్రాణాల మీదకు తెస్తోంది. తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో బోరు బావుల్లో పడిన సంఘటనలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో జిల్లాలో బోరు బావుల్లో చిన్నారులు పడకుండా ఉండేందుకు యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టింది. అయితే బోరు బావులను తవ్విన తరువాత నీరు పడకపోవడంతో వాటిని అలాగే వదిలేసే రైతులపై చర్యలు తీసుకుంటే మున్ముందు ఖాళీ బోరు బావులు కనిపించవు. అదే విధంగా బోరు బావులు ఎక్కువగా ఏ ప్రాంతాల్లో వేస్తున్నారో జిల్లా యంత్రాంగం గుర్తించి ఆ ప్రాంతాల్లోని రైతులకు వాటి గురించి అవగాహన కలిగిస్తే కొంతమేర ఫలితాలు వస్తాయి. నీరుపడకుండా నిరుపయోగంగా ఉన్న బోరు బావుల వల్ల కలిగే ప్రమాదాలను తెలియజేసేందుకు విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉంది.

కంట్రోల్ రూంలకు సమాచారం ఇవ్వాలి: డీఆర్‌ఓ

జిల్లాలో బోరు బావులు మూసివేయకుండా అలాగే ఉంచితే వెంటనే కంట్రోల్ రూంకు సమాచారం ఇవ్వాలని జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ ఎన్.ప్రభాకర రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. ఒంగోలులోని కలెక్టరేట్‌లో 08592 – 281400, ఒంగోలు ఆర్‌డీఓ కార్యాలయంలో 88866 16051, 88866 16044, కందుకూరు ఆర్‌డీఓ కార్యాలయంలో 88866 16055, మార్కాపురం ఆర్‌డీఓ కార్యాలయంలో 08596 – 222008 నెంబర్లకు ఫోన్లు చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ప్రతిరోజూ ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల్లోపు ఖాళీగా వదిలేసిన బోరు బావుల గురించి సమాచారం అందిస్తే యుద్ధ ప్రాతిపదికన వాటిని మూసివేయిస్తామని వెల్లడించారు.



కొనకనమిట్ల మండలం బచ్చలకూరపాడు వద్ద నోరు తెరిచిన బోరుబావి

దాడులకు పాల్పడిన వారిని అరెస్టు చేయాలి

- భౌతిక దాడులకు నిరసనగా నేడు విద్యాసంస్థల బంద్
- విద్యాసంస్థలు స్వచ్ఛందంగా సహకరించాలని 'అపుస్మా' విజ్ఞప్తి

ఒంగోలు :

కర్నూలు జిల్లాలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై భౌతిక దాడులకు పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరుతూ గురువారం విద్యాసంస్థల బంద్‌ను నిర్వహిస్తున్నట్లు ప్రకాశం జిల్లా ప్రైవేటు విద్యాసంస్థల ఐక్యవేదిక నాయకుడు మాంటిస్సోరి ప్రకాష్ తెలిపారు. స్థానిక మీడియా కెమేరామెన్స్ అసోసియేషన్ హాలులో బుధవారం సాయంత్రం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 19న కర్నూలు జిల్లాలోని ప్రైవేటు పాఠశాలకు చెందిన ఒక విద్యార్థిని ఆత్మహత్య చేసుకుందన్నారు. మెడికల్ కాలేజీలో పోస్టుమార్టం నిర్వహిస్తుండడంతో అక్కడకు వెళ్లిన ఆంధ్రప్రదేశ్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ (అపుస్మా) రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుల్లయ్య, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డిపై విద్యార్థి సంఘల ముసుగులో, కులసంఘాల ముసుగులో కొంతమంది వ్యక్తులు భౌతిక దాడులకు దిగడం హేయమైన చర్యగా అభివర్ణించారు.

విద్యార్థిని ఆత్మహత్యకు సంబంధించి యాజమాన్యం పాత్ర ఏదైనా ఉంటే తప్పకుండా శిక్షించాలని కోరుతున్నామన్నారు. విశ్వభారతి హనుమంతరావు మాట్లాడుతూ భౌతికదాడులను ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాల సంఘాలన్నీ ముక్తకంఠంతో ఖండిస్తున్నాయన్నారు. గతంలో ఒంగోలులో కూడా ప్రైవేటు విద్యాసంస్థలపై ఇదే తరహాలో దాడులు జరిగాయని, ఈ నేపథ్యంలో ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలకు, ఉపాధ్యాయులకు, ఆస్తులకు రక్షణ కల్పించాలని కోరుతూ పటిష్టమైన చట్టాన్ని తీసుకురావాలని ప్రభుత్వాన్ని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. వీఎన్‌జీ మాధవరావు మాట్లాడుతూ భౌతిక దాడులను నిరసిస్తూ ఇప్పటికే జూనియర్ కాలేజీలు, ఇంజనీరింగ్ కాలేజీలు, ప్రైవేటు పాఠశాలలు, డిగ్రీ కాలేజీలు స్వచ్ఛందంగా బంద్‌కు సంఘీభావం ప్రకటిస్తూ పాఠశాలలకు సెలవులు ప్రకటించాయన్నారు. గురువారం ఉదయం 9.30గంటలకు స్థానిక డీఆర్‌ఆర్‌ఎం మున్సిపల్ ఉన్నత పాఠశాల వద్ద నుంచి ప్రకాశం భవనం వరకు ర్యాలీని నిర్వహించి అనంతరం కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారికి, జిల్లా ఎస్పీలకు తమ వినతిపత్రాలను అందించనున్నట్లు చెప్పారు. సమావేశంలో జయకుమార్, వీవీ రమణ, ఏవీ సుబ్బారావు, శ్రీనివాస్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాంటిస్సోరి ప్రకాష్‌బాబు

విద్యాసంస్థల బంద్‌కు 'అప్సా' దూరం

ఒంగోలు :

కర్నూలులో జరిగిన విద్యార్థిని మృతికి సంబంధించి కొన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఇచ్చిన పిలుపుతో తాము ఏకీభవించడంలేదని, తాము బంద్ పాటించడంలేదని అప్సా రాష్ట్ర కోశాధికారి చైతన్య హరిబాబు తెలిపారు. బుధవారం సాయంత్రం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థిని మృతికి పూర్తి కారణాలను విచారించి కఠిన చర్యలు తీసుకోవాలని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. దురదృష్టకరమైన సంఘటనను పురస్కరించుకొని ఒక పాఠశాల కరస్పాండెంట్‌పై దౌర్జన్యాన్ని కారణంగా చూపి ప్రకాశం జిల్లాలోని కొన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు బంద్‌కు పిలుపునివ్వడం సరికాదన్నారు. ఈమేరకు జిల్లాలోని విద్యాసంస్థలన్నీ బంద్‌లో పాల్గొనకుండా పాఠశాలలను యధావిధిగా నిర్వహించాలని అప్సా జిల్లా అధ్యక్షుడు నాగభూషణం అన్నారు.



మాట్లాడుతున్న అప్సా రాష్ట్ర కోశాధికారి

గ్యాస్ సిలిండర్ @450 కేజీలు

కారంచేడు : విశాఖపట్నం హిందూస్తాన్ పెట్రోలియం సంస్థలో మెయింటనెన్స్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న కారంచేడు గ్రామానికి చెందిన జాగర్లమూడి రాధాకృష్ణమూర్తి–సుబ్బరావమ్మల కుమారుడు జగదీష్‌బాబు 450 కేజీల గ్యాస్ సిలిండర్‌ను తయారు చేశాడు. మూడు సంవత్సరాలుగా హెచ్‌పీ గ్యాస్ కంపెనీలో పనిచేస్తున్న జగదీష్‌బాబు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఏదైనా ఒక పరికరం తయారు చేయాలనే సంకల్పంతో ఉన్నాడు. ఈ క్రమంలో పెద్ద పెద్ద కంపెనీలు, హోటల్స్‌లో చిన్న చిన్న గ్యాస్ సిలిండర్ల వలన పడే ఇబ్బందులను గమనించాడు. వీటి వలన ధనం, సమయం కూడా వృథా అవుతుంటాయి. అలా కాకుండా ఉండేందుకు ముంబాయి హెడ్ ఆఫీస్‌లో ఉండే ఉన్నతాధికారుల అనుమతులతో 450 కేజీల గ్యాస్ నిల్వలు ఉండేలా సిలిండర్‌ను తయారు చేశాడు. దీనిని ప్రదర్శన నిమిత్తం సీఎంఆర్ విశాఖపట్నంలో ఉంచినట్లు ఆయన తెలిపారు.



విశాఖపట్నంలో తయారు చేసిన 450 కేజీల గ్యాస్ సిలిండర్‌తో జగదీష్‌బాబు

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం
రూ.42.76 కోట్ల కేటాయింపు

ఒంగోలు : జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం రూ.42.76కోట్లు కేటాయిస్తూ పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ విభాగం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్ జవహర్ రెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. నియోజకవర్గంలోని ఒక మండలంలోని ఒక గ్రామాన్ని ఇందుకోసం గుర్తించారు. ఇందుకుగాను 70శాతం నిధులను మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్, 10శాతం నిధులు 14వ ఆర్థిక సంఘం నిధులు, 20శాతం నిధులు పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ కన్వర్జెన్స్ ఫండ్స్ వ్యయం చేయాలని నిర్ణయించారు. జిల్లాలో మొత్తం 170.60 కిలోమీటర్ల మేర అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించాలని పేర్కొన్నారు. ప్రతి కిలోమీటరుకు రూ.25 లక్షల 2వేల రూపాయలు వ్యయంగా అంచనావేశారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించే ప్రాంతాలు ఇవే:


మార్కాపురం: మార్కాపురం మండలం రాయవరం (15కిలోమీటర్లు), సంతనూతలపాడు: సంతనూతలపాడు(15కి.మీ), అద్దంకి : సంతమాగులూరు మండలం ఏల్చూరు (15కి.మీ), చీరాల: వేటపాలెం మండలం కొత్తపేట (15 కి.మీ), దర్శి: దొనకొండ మండలం దొనకొండ భద్రాపురం(11కి.మీ), గిద్దలూరు: కొమరోలు(16కి.మీ), కందుకూరు: గుడ్లూరు(12కి.మీ), కనిగిరి: సీఎస్‌పురం (13 కి.మీ), కొండపి(18 కి.మీ), ఒంగోలు: ఒంగోలు మండలం కరువది(10.60 కి.మీ), పర్చూరు: మార్టూరు మండలం వలపర్ల(15 కి.మీ), వై.పాలెం: వై.పాలెం(15 కి.మీ)

తోటవారిపాలెంలో ఘోరం

- పురుగుమందు తాగి తల్లి, కుమార్తె ఆత్మహత్య
- ఎవరో చేతబడి చేశారని ఆత్మన్యూనతా భావంతో అఘాయిత్యం
- అమ్మను, నన్ను కలిపి తగలేయాలని సూసైడ్ నోట్ రాసిన కుమార్తె


వీరమ్మ మృతదేహాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ డాక్టర్ ప్రేమ్‌కాజల్


రేషన్ కార్డులో తల్లి వీరమ్మ, కుమార్తె సామ్రాజ్యం (ఫైల్)


సామ్రాజ్యం రాసిన సూసైడ్ నోట్


సామ్రాజ్యం మృతదేహం


పురుగుమందు కలిపిన శీతలపానీయం బాటిల్


భక్తి పారవశ్యంతో నోటు పుస్తకంపై రాసి ఉన్న దేవుని సూక్తులు

చీరాల రూరల్ :

చీరాల రూరల్ మండలం తోటవారిపాలెంలో బుధవారం సాయంత్రం ఘోరం జరిగింది. ఎవరో చేతబడి చేశారన్న అనుమానంతో కొద్ది రోజులుగా మానసికంగా కుంగిపోయిన ఆ తల్లి, కుమార్తె పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. అందిన వివరాల ప్రకారం.. తోటవారిపాలేనికి చెందిన తుమ్మ వీరమ్మ (42)కు 20 ఏళ్ల క్రితం గుంటూరు జిల్లా వెదుళ్లపల్లికి చెందిన వ్యక్తితో వివాహం జరిగింది. పెళ్లయిన ఏడాదికే దంపతుల మధ్య వివాదాల నేపథ్యంలో ఆమె పుట్టింటికి చేరింది. అప్పటికే ఆమె ఆరు నెలల గర్భిణి. అప్పటి నుంచి వీరమ్మ తన తల్లి వెంకట సుబ్బమ్మ వద్దే ఉంటూ కుమార్తె సామ్రాజ్యం (22)కు జన్మనిచ్చింది. ఉన్న చిన్నపాటి స్థలంలోనే కూరగాయలు, ఆకు కూరలు సాగు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటోంది. వీరమ్మకు ఒక సోదరితో పాటు అన్న, తమ్ముడు ఉన్నారు. ఆయా కుటుంబాలకు చెందిన బాధ్యతలు కూడా వీరమ్మే చూసుకునేది. వీరమ్మ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. మందులు కూడా వాడుతోంది. అంతేగాక తనకు, తన కుమార్తెకు ఎవరో చేతబడి చేస్తున్నారంటూ బంధువులు, ఇరుగుపొరుగుతో చెప్పుకుని తరుచూ బాధపడేది. తోటవారిపాలెం నుంచి వెళ్లిపోవాలనే ఉద్దేశంతో వీరమ్మ తన తండ్రి స్వగ్రామం కావూరిపాలెంలో ఇటీవల స్థలం కొనుగోలు చేసింది. ఆ స్థలం కొన్న వారు ఇప్పటికే నలుగురు చనిపోయారంటూ కావూరివారిపాలేనికి చెందిన స్థానికులు వీరమ్మ దృష్టికి తెచ్చారు. ఈ నేపథ్యంలో మూడు రోజులుగా తల్లి, కుమార్తె ఎక్కువగా ఇంట్లోనే ఉంటూ చాలా తక్కువగా బయటకు వచ్చి వెళ్లారు. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం బుధవారం ఉదయం వరకు వారు ఎవరికీ కనిపించలేదు. వీరమ్మ తల్లి వెంకట సుబ్బమ్మ, ఆమె ఇద్దరు కుమారులు మంచాల పోలిరెడ్డి, స్వామిరెడ్డిలు వీరమ్మ ఇంటికి వచ్చారు. తలుపులు వేసి లోపల గడియపెట్టి ఉండటంతో కిటికీ వద్దకు వెళ్లి నెట్టారు. కిటికీ కూడా గడియపెట్టి ఉండటంతో అనుమానం వచ్చి కిటికీ పగలగొట్టారు. పురుగుమందు తాగి సామ్రాజ్యం మంచం మీద, ఆమె తల్లి వీరమ్మ మంచం కింద పడి ఉన్నారు. తలుపులు పగలకొట్టి 108 సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వాహన సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని బాధితులను పరీక్షించారు. అప్పటికే వీరమ్మ మృతి చెందిందని సామ్రాజ్యం కొనఊపిరితో కొట్టుమిట్టాడుతోందని చెప్పారు. కొన ఊపిరితో ఉన్న సామ్రాజ్యాన్ని చికిత్స కోసం చీరాల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉందంటూ గుంటూరు తరలించాలని సూచించారు. సామ్రాజ్యాన్ని గుంటూరు తీసుకెళ్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందింది.

సంఘటన స్థలానికి డీఎస్పీ

చీరాల డీఎస్పీ డాక్టర్ ప్రేమ్‌కాజల్, ఈపురుపాలెం ఎస్‌ఐ ప్రసాద్ సంఘటన స్థలానికి చేరుకుని తల్లి, కుమార్తె మృతి చెందటానికి కారణాలు బంధువులను అడిగి తెలుసుకున్నారు. పురుగుమందు కలుపుకొని తాగిన శీతల పానీయం బాటిల్‌ను గుర్తించారు. చిన్న నోటు పుస్తకంలో 'అమ్మను, నన్ను కలిపి తగలేయండి' అని సామ్రాజ్యం వచ్చి రాని తెలుగులో రాసి ఉంది. అదే పుస్తకంలో భక్తి భావాలతో రాసిన మరికొన్ని వాక్యాలు కూడా ఉన్నాయి. వాటిని స్వాధీనం చేసుకున్న పోలీసులు పోస్టుమార్టం కోసం మృతదేహాలను చీరాల ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

డెంగీతో బాలుడి మృతి


బాలుడి మృతదేహం

అద్దంకి రూరల్ : డెంగీతో బాధపడుతున్న బాలుడు పరిస్థితి విషమించి మృతి చెందాడు. ఈ సంఘటన పట్టణంలో బుధవారం జరిగింది. వివరాలు.. పట్టణంలోని కళామందిర్ ఎదురుగా ఉన్న చర్చి పాస్టర్ జీవన్ కుమారుడు నిరోవిన్ (నాలుగు నెలలు)కు రెండు రోజుల క్రితం జలుబు, జ్వరం వచ్చింది. బాలుడిని తల్లిదండ్రులు స్థానిక వైద్యశాలకు తీసుకెళ్లారు. బాలుడు డెంగీతో బాధపడుతున్నాడని వైద్యులు చెప్పడంతో మెరుగైన వైద్యం కోసం మంగళవారం ఒంగోలు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ బాలుడు బుధవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుమారుడి మరణంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

భీమవరంలో బాలికకు డెంగీ

ఉలవపాడు : మండల పరిధిలో ఓ డెంగీ కేసు నమోదైంది. భీమవరం గ్రామానికి చెందిన పదేళ్ల బాలిక కాకర్లపూడి జోషితకు డెంగీ సోకినట్లు తల్లిదండ్రులు చెబుతున్నారు. జోషితకు ఐదు రోజులుగా జ్వరం వస్తుండటంతో స్థానికంగా చికిత్స చేయించినా తగ్గలేదు. కావలిలోని ఓ ఆస్పత్రిలో రెండు రోజులు ఉన్నా తగ్గకపోవడంతో పాటు ప్లేట్‌లెట్లు 30 వేలకు పడిపోయాయి. ఆందోళన చెందిన తల్లిదండ్రులు తమ కుమార్తెను ఒంగోలులోని వెంకటరమణ వైద్యశాలకు తీసుకెళ్లారు. అక్కడ ఒక రోజు మందులు వాడిన తర్వాత ప్లేట్‌లెట్స్ 50 వేలకు పెరిగాయి. అక్కడి నుంచి పెరగకపోవడంతో గుంటూరు లేదా విజయవాడ తీసుకెళ్లాలని బాలిక తల్లిదండ్రులకు వైద్యులు సూచించారు. తమ ఇంటి పరిసరాలు శుభ్రంగానే ఉంటాయని, పంచాయతీ కార్యాలయం సమీపంలోని పాఠశాల వద్ద పారిశుధ్యం అధ్వానంగా ఉందని, అందుకే తమ కుమార్తెకు జ్వరం వచ్చి ఉంటుందని తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

దంపతుల మధ్య వివాదం

– భర్త నెట్టడంతో మంచం తగిలి భార్య మృతి


మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్‌ఐ సోమశేఖర్


బాల మృతదేహం

జరుగుమల్లి (సింగరాయకొండ) :

దంపతుల మధ్య వివాదంలో ప్రమాదవశాత్తు భార్య మృతి చెందింది. ఈ సంఘటన మంగళవారం రాత్రి 11.30 గంటల సమయంలో జరుగుమల్లి మండలం ఎన్ ఎన్ కండ్రికలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కలికవాయ రవికుమార్ నిత్యం మద్యం తాగి ఇంటికి వచ్చి భార్యను హింసిస్తున్నాడు. ఈ విషయంలో భార్య బాల (25) భర్తతో తరుచూ గొడవపడుతోంది. మంగళవారం రాత్రి బంధువుల ఇంట శుభకార్యానికి వెళ్లి ఎప్పటిలాగే రవికుమార్ మద్యం తాగి ఇంటికి వచ్చాడు. మద్యం మత్తులో ఉన్న భర్త తనకు అన్నం పెట్టాలని భార్యను అడిగాడు. ఇందుకు ఆమె నిరాకరించడంతో ఇద్దరి మధ్య చాలాసేపు గొడవ జరిగింది. చివరకు సుమారు 11.30 గంటల సమయంలో భార్యను బలంగా నెట్టడంతో ఆమె తల పక్కనే ఉన్న మంచం కోడుకు బలంగా తగిలింది. తీవ్రంగా గాయపడిన బాల..అక్కడికక్కడే చనిపోయింది. వీరికి రెండేళ్ల కుమారుడు ఉన్నాడు. స్థానికుల సమాచారం మేరకు ఎస్‌ఐ సోమశేఖర్ సంఘటన స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కందుకూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్‌ఐ సోమశేఖర్ తెలిపారు.

డివైడర్‌ను ఢీకొన్న ట్రక్కు


ప్రమాదంలో నుజ్జునుజ్జయిన ట్రక్కు ముందు భాగం

- డ్రైవర్‌తో పాటు ట్రక్కు యజమాని దుర్మరణం
- ఇద్దరిదీ చిత్తూరు జిల్లా కుప్పం మండలం



డోర్ ఓపెనై కిందపడి మృతి చెందిన ట్రక్కు యజమాని గోవిందరాజుల కృష్ణ


స్టీరింగ్ వద్దే చనిపోయిన డ్రైవర్ సీజీ కృష్ణమూర్తి

ఒంగోలు క్రైం : నగరంలోని కర్నూల్ రోడ్డు ఫ్లయి ఓవర్ వంతెనపై బుధవారం మధ్యాహ్నం బొలేరో ట్రక్కు వేంగగా వెళ్లి డివైడర్‌ను ఢీకొంది. ప్రమాదంలో డ్రైవర్‌తో పాటు అందులోనే ఉన్న దాని యజమాని కూడా అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు. డ్రైవర్ సీజీ కృష్ణమూర్తి (33)ది కుప్పం మండలం చందం గ్రామం. మరో మృతదేహం ట్రాక్కు యజమాని గోవిందరాజుల కృష్ణ (45)దిగా గుర్తించారు. ప్రమాదం మధ్యాహ్నం రెండు నుంచి రెండున్నర గంటల సమయంలో జరిగింది. ప్రమాదానికి కారణం సెల్‌ఫోన్ డ్రైవింగ్ లేక డ్రైవర్ కునుకు తీసి నిద్రలోకి జారుకోవడంతో జరిగిందా.. అన్న దానిపై ఒంగోలు తాలూకా పోలీసులు కేసు దర్యాప్తు ప్రారంభించారు. విజయవాడ నుంచి తిరిగి కుప్పం వెళ్తుండగా ప్రమాదం జరిగింది. కుప్పం నుంచి పూలు లోడు చేసుకొని తెల్లవారు జామున విజయవాడ చేరుకున్న ఇద్దరూ పూలు డెలివరీ ఇచ్చి తిరిగి కుప్పం బయల్దేరారు. ఒంగోలు కర్నూల్ రోడ్డు ఫ్లయి ఓవర్ దాటుతుండగా ప్రమాదం సంభవించింది. ఎస్‌ఐ చుక్కా శివ బసవరాజు తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం రిమ్స్‌కు తరలించారు. ఫ్లయి ఓవర్ వంతెనపై ట్రాఫిక్‌కు ఎలాంటి ఆటంకం లేకుండా ట్రక్కును వంతెన పైనుంచి కిందకు తీసుకెళ్లారు. ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, ప్రమాద సమాచారాన్ని మృతుల కుటుంబ సభ్యులకు చేరవేశామని ఎస్‌ఐ శివ బసవరాజు పేర్కొన్నారు. మృతుల బంధువులు వచ్చిన అనంతరం మృతదేహాలకు పోస్టుమార్టం చేస్తామని ఎస్‌ఐ తెలిపారు.

వెలిగొండే అండ..

నీటి కష్టాల నేపథ్యంలో వెలిగొండ ప్రాజెక్టు అవసరం కళ్లకు కట్టినట్లు కనిపిస్తోంది. ఈ ప్రాజెక్టు పూర్తయి ఉంటే జిల్లా వాసులకు తాగునీటి కష్టాలు దరిదాపులకు వచ్చేవి కావు. పైగా ప్రాజెక్టు నీరు కాబట్టి జిల్లాను పట్టి పీడిస్తున్న ఫ్లోరైడ్ నుంచి బాధితులను గట్టెక్కించే అవకాశం కలిగేది. కిడ్నీ వ్యాధి బాధితుల కష్టాలకు ఉపశమనం లభించేది. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా జిల్లాలోని యర్రగొండపాలెం, దర్శి, మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి నియోజకవర్గాల పరిధిలో అధికారికంగా 23 మండలాల పరిధిలో 742 గ్రామాలకు చెందిన లక్షలాది మంది ప్రజలకు సురక్షిత తాగునీరు అందే అవకాశం ఉంది. అనధికారికంగా మరో 400 గ్రామాలకు తాగునీరు అందించవచ్చు. భూగర్భజలాలు సైతం పెరిగి జిల్లా వ్యాప్తంగా బోరు బావులు, తాగునీటి పథకాలకు పుష్కలంగా నీరు అందేవి.



లక్షలాది మంది ఎదురుచూపు

వెలిగొండ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుందా అని ప్రకాశం జిల్లాతోపాటు వైఎస్సార్ జిల్లా, పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని లక్షలాది మంది ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. ప్రధానంగా జిల్లాలో తీగలేరు మెయిన్ కెనాల్ ద్వారా పెద్దారవీడు, దోర్నాల, యర్రగొండపాలెం, త్రిపురాంతకం, పుల్లలచెరువు మండలాల పరిధిలోని గ్రామాలకు సాగునీటితోపాటు తాగునీరు అందాల్సి ఉంది. గొట్టిపడియ కెనాల్ ద్వారా మార్కాపురం, పెద్దారవీడు మండలాల్లో, వెస్ట్రన్ బ్రాంచ్ కెనాల్ ద్వారా కంభం, రాచర్ల, కొమరోలు, గిద్దలూరు, బేస్తవారిపేట మండలాల పరిధిలోని గ్రామాలకు సాగు, తాగునీరు, గుండ్లబ్రహ్మేశ్వరం రిజర్వాయర్ పరిధిలోని రాచర్ల మండలంలో, రాళ్లవాగు రిజర్వాయర్ పరిధిలోని అర్ధవీడు మండలంలో సాగు, తాగునీరు అందాల్సి ఉంది. ఇక జిల్లా దాటితే కడప జిల్లా పరిధిలో కలశపాడు, పోరుమామిళ్ల మండలాల్లో 43 గ్రామాలు, నెల్లూరు జిల్లా ఉదయగిరి, మర్రిపూడి, దుత్తలూరు, వరికుంటపాడు మండలాల పరిధిలోని 113 గ్రామాలకు సాగు, తాగునీరు అందాల్సి ఉంది. వెస్ట్రన్ బ్రాంచ్ కెనాల్ పరిధిలో కడప జిల్లాలోని కలశపాడు, పోరుమామిళ్ల ప్రాంతాలు, నెల్లూరు జిల్లా గండిపాలెం ట్యాంక్ పరిధిలో వరికుంటపాడు, ఉదయగిరి ప్రాంతాల్లో సాగు, తాగునీరు అందాల్సి ఉంది.

జిల్లాలో తాగునీటి కష్టాలు పతాకస్థాయికి చేరాయి. భూగర్భ జలాలు అడుగంటడంతో ఉన్న బోరు బావులు, తాగునీటి పథకాలు నిర్వీర్యంగా మారాయి. జిల్లాలో సగం ప్రాంతానికి తాగునీరు అందించే నాగార్జున సాగర్ ప్రాజెక్టు సైతం వట్టిపోయింది. దీంతో ఇప్పుడు తాగునీరు ప్రశ్నార్థకంగా మారింది. వర్షాలు సకాలంలో కురవకపోతే జిల్లా వాసుల గొంతులెండటం ఖాయంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే 'వెలిగొండ ప్రాజెక్టు పూర్తయ్యుంటే..? తాగునీటి సమస్య వచ్చేదా? అన్న ప్రశ్న జిల్లా ప్రజల్లో వ్యక్తమవుతోంది. చంద్రబాబు ప్రభుత్వం గడిచిన మూడేళ్లుగా వెలిగొండ ప్రాజెక్టుపై ప్రకటనలు గుప్పిస్తోంది తప్పితే.. ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలన్న దిశగా ఆలోచన చేయడం లేదు.

– సాక్షి ప్రతినిధి, ఒంగోలు



సర్కారు క

ఆరుతున్న త

వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ

- 2017లో వెలిగొండ నీళ్లిస్తామని ప్రకటించిన చంద్రబాబు
- టీడీపీ
- వెలిగొండ నీటి కోసం 898 గ్రామాల ప్రజల ఎదురుచూపులు
- ప్రకాశంలో 74



ఏడుస్తున్న ఒంగోలు ప్రజలు

ఒంగోలు అర్బన్ :

ఒంగోలు నగరంలో నీటి కష్టాలు తీవ్ర రూపం దాల్చాయి. 3 లక్షలకు పైగా జనాభా ఉన్న నగరానికి గతంలో మూడు రోజులకోమారు తాగునీరు సరఫరా చేసేవారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల్లో నీరు అడుగంటిన నేపథ్యంలో ఏడు రోజులకు ఒకసారి నీరివ్వడం గగనంగా మారింది. ఏడు రోజుల అనంతరం అర్ధగంటపాటు నీరు వదిలినా.. అవి మట్టితో కూడిన ఎర్ర నీరు కావడంతో ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. నగరపాలక సంస్థ అధికారులు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్న నీటిని ఒంగోలు వాసులు కొనుగోలు చేయాల్సిన పరిస్థితులు దాపురించాయి. నీటి సరఫరా కోసం టెండర్లు ఆహ్వానించి ట్యాంకర్ల సంఖ్యను పెంచారు. అయితే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసే కొంత మంది ఇదే అదనుగా ఒక్కో ఇంటికి 10 రూపాయల చొప్పున డబ్బు వసూలు చేస్తున్నారు. ట్యాంకర్ ఒక వీధిలోకి ప్రవేశించిన తర్వాత ఒక్కో ఇంటికి కనీసం పది బిందెలు కూడా పట్టుకునే పరిస్థితి లేదని, 5 లేదా 6 బిందెలు మాత్రమే ట్యాంకర్ ద్వారా నీటిని తీసుకుంటున్నామని, ట్యాంకర్లు తీసుకువచ్చిన వ్యక్తులు ఇంటింటికీ డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. రామనగర్, బలరాం కాలనీ, కేశవరాజుకుంట, అన్నవరప్పాడు తదితర ప్రాంతాల్లో ట్యాంకర్ల నిర్వాహకులు డబ్బు వసూలు చేస్తున్నట్లు సమాచారం. దీనిపై నగరపాలక సంస్థ కమిషనర్ వెంటక కృష్ణను వివరణ కోరగా.. 'నగరపాలక పరిధిలో ట్యాంకర్ల ద్వారా నీటిని పొందుతున్న వారు ఎవరికి ఒక్క రూపాయి కూడా ఇవ్వద్దు. ట్యాంకర్ల ద్వారా నీటిని తెచ్చిన వాళ్లు ఎవరైనా డబ్బు అడిగితే మాకు ఫిర్యాదు చేయండి. వెంటనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. నీటి సరఫరా కోసం డివిజన్ల వారీగా అసిస్టెంట్ ఇంజినీర్లను కేటాయించి ఫోన్ నంబర్లు కూడా ప్రకటించాం' అని తెలిపారు.

నగరంలో ఏడు రోజులకోసారి తాగునీరు



నీటి విడుదలపై అనుమానాలు..?

సాక్షి ప్రతినిధి, ఒంగోలు: జిల్లా తాగునీటి అవసరాల కోసం 4 టీఎంసీల నీరు కావాలని జిల్లా అధికారులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా ఇప్పట్లో నీళ్లు వచ్చే పరిస్థితి కానరావడం లేదు. ఇప్పటికే శ్రీశైలం, నాగార్జున సాగర్ జలాశయాలు చుక్క నీరు లేక ఒట్టిపోయాయి. దీంతో ఆ ప్రాజెక్టుల నుంచి దిగువకు నీటిని విడుదల చేసే పరిస్థితి లేదు. కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలోని మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసి ఆల్మట్టి, నారాయణపూర్ జలాశయాలు పూర్తిగా నిండాయి. అయినా రెండు రాష్ట్రాలు దిగువకు నీటిని విడుదల చేయడం లేదు. పైపెచ్చు కేటాయింపులకన్నా అధికంగానే సదరు రాష్ట్రాలు నీటిని వాడుకుంటున్నాయన్న ఆరోపణలున్నాయి. జిల్లాలో తాగునీటి ఇబ్బందులు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో నీటి కోసం జనం అల్లాడిపోతున్నారు. మరోవైపు 4 టీఎంసీల నీటిని ఇచ్చి దాహార్తి తీర్చాలని అధికారులు ప్రభుత్వా

నికి విజ్ఞప్తి చేశారు. ఇదే విషయాన్ని కృష్ణా బోర్డు సమావేశంల
గట్టిగా చెప్పాలని కోరారు. మంగళవారం జరిగిన బోర్డు సమా
శంలో ఎగువ రాష్ట్రాలు కృష్ణా జలాలు దిగువకు విడుదల చేసేల
ఒప్పించే ప్రయత్నం చేసి తాగునీటి ఇబ్బందులు తీరుస్తార
అందరూ ఆశించారు. ఈ మేరకు మంగళవారం విజయవాడల
కృష్ణా రివర్ బోర్డు సమావేశం జరిగింది. సమావేశంలో కృష
పరివాహక ప్రాంతాల్లోని జిల్లాల్లో తాగునీటి ఇబ్బందులన
ఆయా ప్రాంతాల అధికారులు బోర్డు చైర్మన్ దృష్టికి తీసుకు
చ్చారు. దిగువ ప్రాంతాలకు న్యాయం చేసే నీటి పంపిణీ విధ
నాన్ని అమలు చేసేలా కేంద్రానికి లేఖ రాయాలని ఏపీ
తెలంగాణ రాష్ట్రాలకు చెందిన అధికారులు చైర్మన్‌ను కోరారు. ఈ
ప్రతిపాదనతో ఏకీభవించిన బోర్డు చైర్మన్ ఈ మేరకు కేంద్రాని
లేఖ రాస్తామని హామీ ఇచ్చారు. అయితే ఎగువ రాష్ట్రాలత
మాట్లాడి ఎప్పటికీ దిగువకు నీటిని విడుదల చేస్తారో తెలియడ
లేదు. దీనికి మరింత సమయం పట్టే అవకాశం ఉంది. కనీస
కేంద్ర ప్రభుత్వంపైనా ఒత్తిడి తీసుకువచ్చి ఆయా రాష్ట్రాలన
నీటి విడుదలకు ఒప్పించే ప్రయత్నం చేయాలి. ఇది ఎప్పటి
జరుగుతుందో తెలియని పరిస్థితి. దీంతో ఎగువ నుండి నీ
ప్పుడు వస్తుందో తెలియక జిల్లావాసుల్లో ఆందోళన నెలకొంది
మరోవైపు ఇప్పటికిప్పుడు భారీ వర్షాలు కురిస్తే తప్ప నీరొచ
పరిస్థితి కానరావడం లేదు. వర్షాలు కురవకపోతే జిల్లావాసు
గొంతులు ఎండటం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటికైనా రా
ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేసి గొంతులెండకముందే జిల
వాసులకు గుక్కెడు నీరందించే ప్రయత్నం చేయాల్సి ఉంది.



...ప్పగింతులు

...డిగొంతులు

పనుల్లో కానరాని పురోగతి

...అధికారం చేపట్టి మూడేళ్లుదాటినా సగం పనులు కూడా పూర్తి చేయని వైనం

...42, నెల్లూరులో 113, కడపలో 43, అనధికారికంగా మరో 400 గ్రామాలకు తాగునీరు

వెలిగొండ నీరందాల్సిన గ్రామాలు

మండలం	గ్రామాలు
ప్రకాశం జిల్లా	
అర్ధవీడు	19
కంభం	13
బేస్తవారిపేట	20
మార్కాపురం	44
తర్లుపాడు	34
దొనకొండ	37
కొనకనమిట్ల	63
కురిచేడు	3
కనిగిరి	40
మర్రిపూడి	2
పొదిలి	4
హనుమంతునిపాడు	95
వెలిగండ్ల	69
చంద్రశేఖరపురం	43
పామూరు	25
రాచర్ల	34
కొమరోలు	51
గిద్దలూరు	44
త్రిపురాంతకం	9
దోర్నాల	6
పెద్దారవీడు	25
యర్రగొండపాలెం	27
పుల్లలచెరువు	35
వైఎస్సార్ జిల్లా	
పోరుమామిళ్ల	27
కలశపాడు	16
పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా	
ఉదయగిరి	15
దుత్తలూరు	34
మర్రిపూడి	38
వరికుంటపాడు	26

సర్కారు 'లెక్క'సెక్కాలు

మూడేళ్ల కాలంలో వెలిగొండ ప్రాజెక్టుకు రూ.800 కోట్లు కేటాయించామని చంద్రబాబు సర్కారు లెక్కలు చెబుతోంది. కానీ ఇప్పటి వరకు రూ.600 కోట్లు కూడా ఖర్చు పెట్టిన పాపానపోలేదు. దీంతో పనులు ముందుకు సాగడం లేదు. ఈ లెక్కన మరో రెండేళ్లకు కూడా ఫేజ్–1 పనులు పూర్తయ్యే పరిస్థితి లేదు. వెలిగొండ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.2,000 కోట్లకు పైగా పెంచడం మినహా ప్రభుత్వం చేసింది శూన్యం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కనీసం రూ.1000 కోట్లు సకాలంలో ఖర్చు పెట్టి ఉంటే ప్రాజెక్టు ద్వారా ఇప్పటికే తాగు, సాగునీరు అందించే అవకాశం ఉండేది. జిల్లా వాసుల కష్టాలు తీరేవి. కానీ చంద్రబాబు సర్కారు వెలిగొండపై ఏ మాత్రం శ్రద్ధ చూపించడం లేదు.

పతాక స్థాయికి నీటి కష్టాలు

జిల్లాలో తాగునీటి కష్టాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. సాగర్ నీటితో 292 చెరువులను నింపినా ప్రస్తుతం అవి అడుగంటాయి. మిగిలిన చెరువుల్లోనూ పట్టుమని పది రోజులు కూడా నీరు అందే పరిస్థితి లేదు. దిగువకు నీరు వదిలేందుకు సాగర్, శ్రీశైలంలో సైతం గరిష్ట నీటి మట్టం లేదు. వర్షాలు కురిసి ప్రాజెక్టులకు నీరు చేరితే తప్ప గత్యంతరం లేదు. జిల్లాలో ఒంగోలు, యర్రగొండపాలెం, మార్కాపురం, గిద్దలూరు, దర్శి, కందుకూరు తదితర ప్రాంతాల్లో నీటి కష్టాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి.

అందేది అరకొర నీరే

పేరుకు ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తున్నా.. నీటి ఎద్దడి ఉన్న గ్రామాల్లో అవసరమైన మేర అందించడం లేదు. కొన్ని కుటుంబాలకు మొక్కుబడిగా మాత్రమే నీటిని అందిస్తున్నట్లు తెలుస్తోంది. కొన్ని గ్రామాల్లో ట్యాంకర్ నీటిని సరిపుచ్చుతున్నారు. పూర్తిస్థాయిలో నీరందకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నీటి ఎద్దడి నేపథ్యలో జిల్లాకు 4 టీఎంసీల సాగర్ జలాలు వదలాలని అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. ఇప్పటికే సాగర్, శ్రీశైలంలో నీరు అడుగంటడం, నీటి విడుదల అంతర్ రాష్ట్ర సమస్య కావడంతో ఇప్పట్లో జలాలు వచ్చే పరిస్థితి కానరావడం లేదు. ఇదే జరిగితే జిల్లాను నీటి సమస్య ఒక కుదుపు కుదపనుంది.

జోరుగా నీటి వ్యాపారం

జిల్లాల వ్యాప్తంగా నీటి వ్యాపారం ఇప్పటికే జోరందుకుంది. ఇప్పటివరకు ప్రజలు తాగునీటిని మాత్రమే కొనుగోలు చేస్తూ వస్తున్నారు. నీటి కొరత నేపథ్యంలో రోజువారీ అవసరాలకు సైతం నీటిని కొనుగోలు చేయాల్సి వస్తోంది. దీంతో జిల్లా వ్యాప్తంగా నీటి కొనుగోలు వ్యాపారం రూ.కోట్లలో సాగుతోంది.

నీళ్ల కోసం రోడ్డెక్కిన మహిళలు

పొదిలి :

పొదిలి పట్టణం ఏడో వార్డులోని విరాట్ నగర్, పిచ్చిరెడ్డితోట, నిర్మలా కాన్వెంట్ ప్రాంతాల్లో మంచి నీటి సమస్య తీవ్రరూపం దాల్చింది. అధికారులకు పలు మార్లు నీటి సమస్య గురించి వివరించినప్పటికీ ఫలితం లేకపోవడంతో మహిళలు ఆగ్రహించారు. బుధవారం వార్డు సభ్యుడు బాషా ఆధ్వర్యంలో ఏడో వార్ డుమహిళలు ఖాళీ బిందెలతో స్థానిక విశ్వనాద్పురం సెంటర్లో రాస్తారోకో చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. రోడ్డుపై బైఠాయించిన మహిళలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ మంచినీటి సమస్య తీర్చాలని కోరారు. సమస్య పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చే వరకు కదిలేది లేదని మహిళలు భీష్మించడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. అధికారులతో మాట్లాడి నీటి సమస్య పరిష్కరిస్తామని స్థానిక ఎస్ఐ సుబ్బారావు హామీ ఇవ్వడంతో మహిళలు రాస్తారోకో విరమించారు



పొదిలిలో రాస్తారోకో చేస్తున్న మహిళలు

'వెలిగొండ' పూర్తి చేసుంటే నీటి కష్టాలు ఉండేవా?



వెలిగొండ టన్నెల్ పరిశీలిస్తున్న చంద్రబాబు(ఫైల్)

అధికారంలోకి వచ్చిన తక్షణమే వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తామని 2014 సార్వత్రిక ఎన్నికల సమయంలో పదేపదే హామీలు గుప్పించిన నారా చంద్రబాబునాయుడు.. అధికారం చేపట్టిన తర్వాత ఏడాదికో మాట చెబుతూ ప్రజలను ఏమార్చే ప్రయత్నం చేశారన్న విమర్శలున్నాయి. 2016లో ఫేజ్–1 పనులు పూర్తి చేస్తామని ప్రకటించిన సీఎం చంద్రబాబునాయుడు.. పనులు కాకపోయేసరికి 2017 జూన్‌కు వాయిదా వేశారు. అదే సమయంలో 2017 జూన్‌లో నీరిస్తామని ఆర్భాటంగా ప్రకటించారు. సీఎం చెప్పిన గడువు దాటిపోయి నెలవుతోంది. చంద్రబాబు అధికారం చేపట్టి మూడేళ్లు పూర్తయింది. నేటికీ వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ పనులు పూర్తి కావడం కలగా మారింది. టన్నెల్–1, 2 పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉండిపోయాయి. బకాయిలు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు పనులు నిలిపివేశారు. టన్నెల్–2 పనులు పూర్తిగా ఆగిపోగా, టన్నెల్ –1 పనులు నత్తనడకన సాగుతున్నాయి.

కాంట్రాక్టర్లు పనులు వేగవంతం చేయలేదన్న సాకు చూపి కొల్లంవాగు వద్ద హెడ్‌రెగ్యులేటర్ పనులతోపాటు అటు వైపు నుంచి టన్నెల్ పనులు చేపట్టనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. దీని మాటున ఆర్థిక లబ్ధి చేకూర్చడమే పరమావధిగా అధికార పార్టీకి చెందిన నేతకు సదరు కాంట్రాక్టు పనులు అప్పగించింది. నిబంధనలకు విరుద్ధంగా రూ.100 కోట్ల పనికి సింగిల్ టెండర్‌ను ఆమోదించారు. ఇది వివాదస్పదంగా మారింది. సదరు కాంట్రాక్టర్ కోసమే నిబంధనలను మార్చారని గోదావరి ప్రాంతానికి చెందిన ఓ కాంట్రాక్టర్ కోర్టుకెళ్లేందుకు సిద్ధమయ్యారు. కడప జిల్లాకు చెందిన ఆర్‌కే ఇన్‌ఫ్రాకు పనులు అప్పగించినట్లు అధికారులు ప్రకటించినా ఇప్పటికీ పనులు మొదలుకాలేదు.

తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది

- సాగర్ నీటిని వెంటనే విడుదల చేయాలి
- ప్రభుత్వ ముఖ్య కార్యదర్శిని కోరిన జేసీ..

ఒంగోలు టౌన్: జిల్లాలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నందున వెంటనే నాగార్జునసాగర్ నీటిని విడుదల చేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి కోరారు. బుధవారం సాయంత్రం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అర్బన్, రూరల్ ప్రాంతాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. సమస్యను పరిష్కరించేందుకు సాగర్ నీటిని విడుదల చేయాలన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ మాట్లాడుతూ తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నచోట్ల ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. జిల్లాల్లో బెల్ట్ షాపులు పూర్తి స్థాయిలో తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాల్లో గుర్తించిన ఇసుక రీచ్‌ల్లో అక్రమ ఇసుక తవ్వకాలు జరగకుండా గట్టి నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సీపీఓ కేటీ వెంకయ్యతోపాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

పనితీరు మారకుంటే చర్యలు

- కోట్ల రూపాయల జీతాలు ఇస్తున్నాం
- అయినప్పటికీ ఆశించిన స్థాయిలో ఫలితాలు లేవు
- కరెక్టుగా పనిచేయకుంటే సస్పెండ్ చేస్తా
- అటవీశాఖ జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో మంత్రి శిద్దా ఆగ్రహం



మాట్లాడుతున్న అటవీశాఖ మంత్రి శిద్దా రాఘవరావు

ఒంగోలు టౌన్ :

'అటవీశాఖలో క్షేత్ర స్థాయి గార్డు నుంచి అధికారుల వరకు కోట్ల రూపాయల జీతాలు ఇస్తున్నాం. అయినప్పటికీ ఆశించిన స్థాయిలో ఫలితాలు ఉండటం లేదు. అటవీశాఖ పనితీరు అధ్వానంగా ఉంది. గతంలో ఈ శాఖ ఎలాగుందో నాకు అనవసరం. ఇక నుంచి పనితీరులో మార్పు రావాలి. నెలలో రెండు మూడు సార్లు సమీక్షిస్తాను. అయినప్పటికీ అదే నిర్లక్ష్యం ప్రదర్శిస్తే సస్పెండ్ చేస్తాను. అలాంటి పరిస్థితి తెచ్చుకోకుండా సెలవుల్లోకి వెళ్లిపోవాలి' అని రాష్ట్ర అటవీశాఖ మంత్రి శిద్దా రాఘవరావు హెచ్చరించారు. ఆ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా బుధవారం రాత్రి స్థానిక సీపీఓ కాన్ఫరెన్స్ హాలులో అటవీశాఖ జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అటవీశాఖ పనితీరు తాను ఆశించిన స్థాయిలో ఉండటంలేదని, గాడిలో పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్నాం, ప్రతినెలా జీతాలు వస్తున్నాయని నిర్లక్ష్యంగా ఉంటే ఉపేక్షించేది లేదని తీవ్రంగా మందలించారు. మీకు ఫారెస్ట్ అప్పగిస్తే అక్కడ పనిచేయకుండా బయట తిరుగుతుంటే సహించేదిలేదన్నారు. ఆఫీసర్, రేంజర్, బీట్ ఆఫీసర్, గార్డు వరకు ప్రతి ఒక్కరి పనితీరును తాను స్వయంగా తెప్పించుకుంటానన్నారు. అడవుల్లో విధులు నిర్వర్తించే సమయంలో వెపన్స్ కావాలని కోరారని, కోల్‌కత్తాలో వెపన్స్ ఉన్నాయని, వాటిని వెంటనే తెప్పించి అవసరమైన వారికి అందిస్తామని స్పష్టం చేశారు.

వనం – మనం మొక్కుబడిగా చేస్తున్నారు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వనం – మనం కార్యక్రమాన్ని చేపట్టినప్పటికీ జిల్లాలో మొక్కుబడిగా చేస్తున్నారని మంత్రి శిద్దా రాఘవరావు తీవ్ర స్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 25కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యం కాగా, జిల్లాలో కోటి మొక్కలు నాటాలని నిర్ణయిస్తే ఆశించిన స్థాయిలో జరగడం లేదన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి రెండు నెలలు దాటినా ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నామంటూ అధికారులు చెప్పడంపై అసహనం వ్యక్తం చేశారు. పై స్థాయిలో అలసత్వం ఉంటే కింది స్థాయిలో కూడా అదే విధంగా ఉంటారని, ఇకనుండైనా పద్ధతి మార్చుకోవాలని సున్నితంగా మందలించారు. కనిగిరి, రాజంపేటలో మొక్కలకు సంబంధించి గోడౌన్లు నిర్మించినప్పటికీ ఇంతవరకు వాటిని ప్రారంభించకుండా ప్రైవేట్ వాటికి లక్షలాది రూపాయలు అద్దెలు చెల్లిస్తుండటంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇదేమైనా మీ ఇల్లు అనుకుంటున్నారా?

చేసిన పనులకు బడ్జెట్ ఉన్నా బిల్లులు చెల్లించడంలేదంటూ కనిగిరి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ టి. వెంకటేశ్వర్లు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. బిల్లులు పెడితే నిధులు ఎందుకు విడుదల చేయలేదని డీఎఫ్ఓను ప్రశ్నించగా బిల్లులు రాలేదని సమాధానం ఇచ్చారు. బిల్లులు పంపలేదా అని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌ను మంత్రి ప్రశ్నించగా, పంపించినట్లు చెప్పారు. ప్రాసెస్ సక్రమంగా చేయకపోవడాన్ని నిలదీస్తూ ఇదేమైనా మీ ఇల్లు అనుకుంటున్నారా అని డీఎఫ్ఓను నిలదీశారు. ఇకముందు ఇలాంటి సమస్యలు ఉత్పన్నమైతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో గుంటూరు సర్కిల్ సీసీఎఫ్ సూర్యనారాయణ, శ్రీశైలం ఏరియా సీసీఎఫ్ శరవణన్ తదితరులు పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్‌లో పతకాల పంట

ఒంగోలు :

కేరళలోని ఆల్‌ఫదాలో ఈనెల 14 నుంచి 19వ తేదీ వరకు జరిగిన సీనియర్ నేషనల్, సౌత్ ఇండియా పవర్ లిఫ్టింగ్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు సత్తాచాటి పతకాలను కైవసం చేసుకున్నారని ప్రకాశం జిల్లా పవర్‌లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యదర్శి జి.భక్తధృవుడు పేర్కొన్నారు. స్థానిక జిల్లా అసోసియేషన్ కార్యాలయంలో ఆయన పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. సబ్‌జూనియర్ విభాగంలో 43 కేజీల విభాగంలో కె.మాధురి, 84 కేజీల విభాగంలో జె.వెంకటేశ్వరమ్మలు రజిత పతకాలు కైవసం చేసుకున్నారన్నారు. 83 కేజీల విభాగంలో ఎన్‌వి సుబ్రహ్మణ్యం(రజితం), 63 కేజీల విభాగంలో పూజిత నాలుగవ స్థానం, సీనియర్ విభాగంలో బి.హెప్సీబా 4వస్థానం, 63కేజీల విభాగంలో పి.కుమారికి 6వ స్థానం లభించిందన్నారు. అంతే కాకుండా గతంలో జరిగిన సబ్ జూనియర్ స్టేట్‌మీట్‌లో మూడు బంగారు, రెండు రజితం, రెండు కాంస్య పతకాలు, సీనియర్ స్టేట్‌మీట్‌లో నాలుగు రజితాలు, 5 కాంస్య, జూనియర్ స్టేట్‌మీట్‌లో 2బంగారు, ఆరు రజితం, 6 కాంస్య పతకాలతోపాటు టీం చాంపియన్‌షిప్‌ను కూడా కైవసం చేసుకున్నట్లు తెలిపారు.



పతకాలు సాధించిన విద్యార్థినులతో గుంటి భక్తధృవుడు

త్వరితగతిన పరిహారం పొందేలా చూడాలి

– జాయింట్ కలెక్టర్ ఆదేశం

ఒంగోలు టౌన్: చీరాల నుంచి ఒంగోలు వరకు నిర్మించనున్న జాతీయ రహదారి నిర్మాణంలో సేకరించిన భూములకు సంబంధించిన వ్యక్తులు త్వరితగతిన పరిహారం పొందేలా చూడాలని జాయింట్ కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో బుధవారం రాత్రి చీరాల నుంచి ఒంగోలు వరకు నిర్మించనున్న రహదారి నిర్మాణ ప్రాంతాల తహసీల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ రహదారి నిర్మాణంలో సేకరించిన భూములకు సంబంధించి ఇప్పటికే రెండు అవార్డులు జారీ చేశారన్నారు. అయినప్పటికీ ఇంకా అనేకమంది రైతులు పరిహారం పొందలేదన్నారు. మండలాల్లోని గ్రామాలవారీగా సర్వే నంబర్లను ఆధారం చేసుకొని రైతుల వివరాలు సేకరించాలని ఆదేశించారు. ఆ భూములు పట్టావా లేక డీకే భూములా లేక ప్రభుత్వ భూములా అన్న వివరాలను త్వరితగతిన సేకరించాలని ఆదేశించారు. సమావేశంలో ఒంగోలు ఆర్‌డీఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విద్యుత్ లైన్ల పరిహారంపై సమీక్ష

జిల్లాలో విద్యుత్ లైన్ల పరిధిలోని నష్టపోతున్న రైతులకు పరిహారం అందించే విషయమై సంబంధిత తహసీల్దార్లతో సమీక్షించారు. జిల్లాలో 23 మండలాల పరిధిలో విద్యుత్ లైన్లకు సంబంధించి పరిహారం అందించనున్నారు. ఈ సమావేశంలో ఒంగోలు, కందుకూరు, మార్కాపురం ఆర్‌డీఓలు శ్రీనివాసరావు, మల్లిఖార్జున, కిషోర్‌తోపాటు సంబంధిత తహసీల్దార్లు పాల్గొన్నారు.

బిందుసేద్యంతోనే అధిక దిగుబడి

ఒంగోలు టూటౌన్ : జిల్లాలో టిష్యూకల్చర్ అరటి నామ మాత్రంగా సాగవుతోంది. ఈ అరటి సాగును ఉద్యానవన శాఖ ప్రోత్సహిస్తున్నా.. ప్రతికూల వాతావరణం వల్ల రైతులు ముందుకు రావడంలేదు. ప్రస్తుతం వర్షాలు పడుతున్నందున అరటి సాగు చేసుకోవచ్చని ఏపీఎంఐపీ ప్రాజెక్టు డైరెక్టర్ బి.రవీంద్రబాబు సూచించారు. ఉన్న అరటి తోటలకు బిందుసేద్యం ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఇందులో ఫర్టిగేషన్‌కు అత్యంత ప్రాధాన్యం ఉంది. సూక్ష్మ, స్థూల ఎరువులను నీళ్లలో కరిగించి వేర్ల దగ్గర అవసరమైన మోతాదులో మొక్కలకు ఈ విధానం ద్వారా అందించవచ్చు. దీనివల్ల ఎరువుల వృథాను అరికట్టవచ్చు. ఇంకా కలుపును నివారించుకోవచ్చు. ఫలితంగా మొక్క బలంగా, ఏపుగా ఎదిగి అధిక దిగుబడి ఇస్తుంది. బిందుసేద్యం ద్వారా మొక్కలకు నీరందించే విధానంపై రవీంద్రబాబు పలు సలహాలు, సూచనలు అందించారు.

టిష్యూకల్చర్ అరటిసాగుపై ఏపీఎంఐపీ ప్రాజెక్టు డైరెక్టర్ రవీంద్రబాబు



టిష్యూకల్చర్ అరటి...

తెగుళ్లు లేని అధిక దిగుబడి, అత్యుత్తమ నాణ్యత కలిగిన తల్లి మొక్క నుంచి కణజాలాన్ని సేకరించి ప్రయోగశాలలో మొక్కలను ఉత్పత్తి చేసే ప్రక్రియను టిష్యూకల్చర్ అంటారు. దీనినే కణజాల ప్రవర్తన పద్ధతి అని కూడా పిలుస్తారు. ఈ పద్ధతిలో ఉత్పత్తి చేసిన మొక్కలను టిష్యూకల్చర్ మొక్కలు అంటారు. ఈ విధంగా అరటిలో సైతం టిష్యూకల్చర్ మొక్కలను ఉత్పత్తి చేసి సాగుచేయడం వల్ల మంచి ఫలితాలు వస్తాయి.

నాటే పద్ధతి...

మొక్క నాటేందుకు గుంత నుంచి తవ్విన మట్టికి 200 గ్రాముల సూపర్ ఫాస్పేట్, చివికిన పశువుల ఎరువులను చేర్చి బాగా కలపాలి. ఈ విధంగా కలిపిన మట్టిలో పాలిథిన్ కవరు తీసివేసిన టిష్యూకల్చర్ మొక్కలను మట్టిముద్దతో పాటు గుంతలో నాటి నీరు పెట్టాలి.

పోషకాలు...

కరిగిన పోషకాలను మాత్రమే వేర్లు తీసుకుంటాయి. ఘన రూపంలో ఉంటే తీసుకోలేవు. ఫర్టిగేషన్ ద్వారా పోషకాలను కరిగించి నేరుగా వేర్లకు అందించడం వలన మొక్కలు ఏపుగా పెరుగుతాయి. బలంగానూ ఉంటాయి. పంట కాలం 10 నుంచి 12 నెలలు ఉంటుంది.

ఎరువుల మోతాదు...

అరటికి ఎరువులను సకాలంలో అందించాలి. ముఖ్యంగా 60 శాతం ఎరువులను ఆరునెలల్లోపే అందించాలి. టిష్యూకల్చర్ అరటిసాగులో 35వ రోజు నుంచి 60వ రోజు వరకు ప్రతిరోజూ మూడు పందొమ్మిదుల ఎరువు ఒక కిలో, రెండు కిలోల యూరియా, అమ్మోనియం సల్ఫేట్ నాలుగు కిలోలు, మెగ్నీషియం సల్ఫేట్ 2 కిలోలు ఇవ్వాలి. 61వ రోజు నుంచి 135వ రోజు వరకు 12.61.00 ఎరువును ప్రతిరోజూ 750 గ్రాములు, యూరియా రెండు కిలోలు, 13.00.45 ఎరువులు 250 గ్రాములు, ఎంవోపీ కిలో, మెగ్నీషియం సల్ఫేట్ ఒక కిలో ప్రకారం ఇవ్వాలి. 136వ రోజు నుంచి 185వ రోజు వరకు 0.52.34 ఎరువు 500 గ్రాములు, మెగ్నీషియం సల్ఫేట్ కిలో ప్రకారం ఇవ్వాలి. 186వ రోజు నుంచి 285వ రోజు వరకు ఏంవోపీ (తెలుపు), 13.00.45 ఎరువు రెండు కిలోలు మోతాదు ప్రకారం ఇవ్వాలి. వీటన్నింటిని నీటిలో కరిగించి మొక్క వేళ్లకు అందేలా చూడాలి.

నాణ్యమైన దిగుబడికి సూచనలు...

అరటిలో పండ్ల పరిమాణం, నాణ్యత పెంచేందుకు గెలలోని అఖరి హస్తం విచ్చుకున్న 5వ రోజున, 15వ రోజున సల్ఫేట్ ఆఫ్ పొటాష్ 5 గ్రాములును ఒక లీటరు నీటిలో కలిపి గెలలపై పిచికారీ చేయాలి. దీంతోపాటుగా 2 శాతం రంధ్రాలు చేసి తెల్లని పాదర్శిక పాలిథీన్ సంచులను గెలలకు తొడగటం వలన పండ్ల మొక్క పరిమాణం పెరిగి లేత ఆకుపచ్చ రంగులో ఆకర్షణీయంగా తయారై నాణ్యమైన పండ్లు పొందుట వలన విదేశాలకు ఎగుమతి చేసేందుకు అనుకూలంగా ఉంటుంది.

అభివృద్ధి చేయడమే మేం చేసిన నేరమా..?

- అవినీతి జరిగితే సంఘానికి లాభాలు ఎలా వస్తాయి..?
- కేవలం పీడీసీసీబీపై కక్ష సాధింపులో భాగమే విచారణ పేరుతో వేధింపులు
- చైర్మన్ ఈదర మోహన్‌బాబు

ఒంగోలు : 'పాతిక కోట్ల రూపాయల నష్టాల్లో ఉన్న ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (పీడీసీసీబీ)ను రూ.86 లక్షల లాభాల్లో తీసుకొచ్చాం. రాజకీయాలకు అతీతంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను అభివృద్ధి చేస్తున్నాం. అయితే అవినీతి ఆరోపణల పేరుతో సంబంధం లేని ఘటనల్లో బ్యాంకు ఉద్యోగులను వేధిస్తున్నారు. ఒకవైపు బ్యాంకు నష్టాల నుంచి గట్టెక్కి లాభాల బాట పడుతుంటే.. అవినీతి జరిగినట్లా.? అభివృద్ధి జరిగినట్లా..? అనేది ప్రతిఒక్కరూ గమనించాలి' అని ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ ఈదర మోహన్‌బాబు పేర్కొన్నారు. బుధవారం స్థానిక వేమూరి లక్ష్మణరావు కల్యాణ మండపంలో ప్రకాశం జిల్లా ప్రాథమిక సహకార పరపతి సంఘాల అధ్యక్షులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టేనాటికి రూ.800 కోట్ల టర్నోవర్‌లో ఉన్న పీడీసీసీబీ.. ప్రస్తుతం రూ.1,700 కోట్లకు చేరుకుందన్నారు. అంతేగాకుండా నష్టాల్లో ఉన్న 173 సహకార సంఘాలు ఆర్థికంగా పరిపుష్టిని సాధించాయన్నారు. ఇంత అభివృద్ధి కళ్లకు కనబడుతుంటే.. రాష్ట్ర సహకారశాఖ రిజిస్ట్రార్ మురళి మాత్రం ఏదోక విధంగా ఇద్దరు ఉద్యోగులతో బ్యాంకు మీద పిటీషన్లు వేయించి కుల సంఘాలను రెచ్చగొట్టి రైతాంగానికి చెందిన వ్యవస్థను నిర్వీర్యం చేయాలని కుట్రపన్నుతున్నారని ఆరోపించారు. కులసంఘాలతో పెట్టించిన పిటీషన్లు, ఉద్యోగ నియామకాలపై వచ్చిన అభియోగాలు, మాజీ వైస్ చైర్మన్ మస్తానయ్య ఆరోపించిన అంశాలపై విచారణ నివేదికను సైతం విస్మరించి తాజాగా మరోమారు విచారణకు ఆదేశించడం, చివరకు సహకారశాఖ అదికారుల సమావేశాల్లోనే పీడీసీసీబీపై ఫిర్యాదులు చేయాలని అధికారులను హెచ్చరించడం దారుణమన్నారు. ప్యాక్ సొసైటీ అధ్యక్షులను ఫిర్యాదులు చేయాలని ప్రోత్సహించడం వంటివి సహకారశాఖ రిజిస్ట్రార్ మురళి చేస్తున్న కుట్రలకు మచ్చుకు కొన్ని అని పేర్కొన్నారు. డీసీఎంఎస్ మీద జరుగుతున్న సెక్షన్ 51 విచారణకు సంబంధించి సంబంధంలేని పీడీసీసీబీ ఉద్యోగులకు సమన్లు జారీచేసి వేధించడం సమంజసం కాదన్నారు. అంతేగాకుండా బ్యాంకు మీద వచ్చిన సుడోనమస్ పిటీషన్ మీద అదనపు రిజిస్ట్రార్ తేజోవతిని విచారణ అధికారిగా తాజాగా నియమించారన్నారు. రాష్ట్రస్థాయిలో వారు ఆడినట్లు, పాడినట్లు తాము పాడకుండా నిజాయితీగా వ్యవహరిస్తున్నందువల్లే సంస్థను కాపాడాల్సిన అధికారులు సహకార సంస్థను నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. ఈ నేపథ్యంలో సహకార సంఘాల అధ్యక్షులు అంతా ఒక యూనియన్‌గా ఏర్పడి అటువంటి కుట్రలను తిప్పికొట్టాలని ఈదర మోహన్‌బాబు పిలుపునిచ్చారు.

జిల్లా సహకార మార్కెటింగ్‌శాఖ అధ్యక్షుడు బీరం వెంకటేశ్వరెడ్డి మాట్లాడుతూ సినిమా వ్యాపారం ద్వారా వచ్చిన నష్టాలు చెల్లిస్తే తదుపరి చర్యలను నిలుపుదల చేస్తామని సహకార శాఖామంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. కానీ, తాను మొత్తం చెల్లించినప్పటికీ విచారణ పేరుతో వేధించడం దారుణమన్నారు. తాను సంఘ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టినప్పుడు రూ.25 లక్షల నష్టాలు ఉండేవని, ప్రస్తుతం రూ.11 లక్షల లాభాలతో సంఘం ఉందని వెల్లడించారు. బ్యాంకు డైరెక్టర్లు ఎస్.రామ రాఘవరెడ్డి, లక్ష్మారావు, సుబ్బరాజు, యల్లమందరావు తదితరులు మాట్లాడుతూ అవినీతి జరిగితే లాభాలు వస్తాయా..నష్టాలు వస్తాయా..? అనేది అందరికీ తెలిసిన విషయమేనన్నారు. దీనిపై ముఖ్యమంత్రిని కలిసి విజ్ఞప్తి చేస్తామని పేర్కొన్నారు.



సహకార సంఘాల అధ్యక్షుల సమావేశంలో మాట్లాడుతున్న పీడీసీసీబీ చైర్మన్ ఈదర మోహన్‌బాబు

వ్యవసాయశాఖలో ముగ్గురికి పదోన్నతులు

ఒంగోలు టూటౌన్ : వ్యవసాయశాఖలో ముగ్గురికి ప్రభుత్వం పదోన్నతులు కల్పించినట్లు వ్యవసాయశాఖ జేడీ జె.మురళీకృష్ణ తెలిపారు. పర్చూరు సహాయ సంచాలకులుగా పనిచేస్తున్న మురళీని కడప జిల్లాలోని ఆత్మ కార్యాలయంలో డీపీడీగా పదోన్నతిపై బదిలీ చేసింది. ఒంగోలు సహాయ సంచాలకుల కార్యాలయంలో టెక్నికల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కాజేశ్వరికి సహాయ వ్యవసాయ సంచాలకులుగా పదోన్నతిపై విజయవాడలోని కమేండ్ ఏరియా డెవలప్‌మెంట్ ఏజెన్సీ శాఖకు బదిలీ చేశారు. మార్కాపురం సహాయ సంచాలకుల కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న పుష్పకుమారికి సూపరింటెండెంట్‌గా పదోన్నతి కల్పించి జిల్లా జేడీఏ కార్యాలయానికి బదిలీ చేశారు.

నేడు మైక్రో ఇరిగేషన్ రాష్ట్ర ప్రాజెక్టు ఆఫీసర్ రాక

ఒంగోలు టూటౌన్ : జిల్లాలోని మైక్రో ఇరిగేషన్ లక్ష్యాలపై సమీక్షించేందుకు మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు రాష్ట్ర అధికారి సూర్యప్రకాష్ గురువారం జిల్లాకు వస్తున్నట్లు ఏపీఎంఐపీ ప్రాజెక్టు డైరెక్టర్ బి.రవీంద్రబాబు తెలిపారు. స్థానిక ప్రాంతీయ ఉద్యానవన శిక్షణ కేంద్రంలో మైక్రో ఇరిగేషన్ కంపెనీ ప్రతినిధులు, అధికారులు, సిబ్బందితో సూర్యప్రకాష్ సమీక్ష సమావేశం నిర్వహిస్తారని చెప్పారు. 2017–18 ఆర్థిక సంవత్సరంలో జిల్లాకు 22 వేల హెక్టార్లలో బిందు సేద్యం, సూక్ష్మసేద్యం, మినీస్ప్రింక్లర్లు, డ్రిప్ ఏర్పాటు లక్ష్యాల గురించి సమీక్షిస్తారని వెల్లడించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి అందరూ సకాలంలో హాజరుకావాలని పీడీ కోరారు.

జాతీయస్థాయి పోటీలకు పేస్ పాలిటెక్నిక్ విద్యార్థి



సిద్దార్థను అభినందిస్తున్న పేస్ కాలేజీ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్

ఒంగోలు : జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీలకు స్థానిక పేస్ పాలిటెక్నిక్ కాలేజీ విద్యార్థి ఎస్.సిద్దార్థ ఎంపికయ్యాడు. ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకు కడప జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించాడు. సిద్దార్థ స్థానిక పేస్ పాలిటెక్నిక్ కాలేజీలో మెకానికల్ విభాగంలో ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. సెప్టెంబర్ 25 నుంచి 30వ తేదీ వరకు కృష్ణా జిల్లా మచిలీపట్నంలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో రాష్ట్ర జట్టు తరపున ఆడనున్నాడు. ఈ సందర్భంగా సిద్దార్థను పేస్ కాలేజీ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపాల్ ఎం.అనీల్‌కుమార్, ఫిజికల్ డైరెక్టర్లు వి.వేమారెడ్డి, ఎం.మధుసూదనరావు, పి.వెంకటలక్ష్మి బుధవారం అభినందించారు.

గుట్కా, పాన్‌ల నుంచి యువతను కాపాడాలి

జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశం

ఒంగోలు టౌన్ : పొగాకు ఉత్పత్తులైన గుట్కా, పాన్‌లకు ప్రజలు, ముఖ్యంగా యువత బానిస అవుతున్నారని, వాటి బారి నుంచి వారిని కాపాడాలని జాయింట్ కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. బుధవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జిల్లా స్థాయి పొగాకు నియంత్రణ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుట్కా, పాన్ కారణంగా క్యాన్సర్, శ్వాసకోశ సంబంధం, గుండె జబ్బుల బారినపడి ప్రజలు అనారోగ్యంతో బాధపడుతున్నారన్నారు. ఈ పరిస్థితిని నివారించేందుకు ప్రభుత్వం సిగరెట్లు, పొగాకు ఉత్పత్తుల నిషేధ చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చిందన్నారు. దాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. పొగాకు ఉత్పత్తుల నిషేధ చట్ట ప్రకారం పద్దెనిమిదేళ్లలోపు వయస్సు కలిగిన వారికి పొగాకు ఉత్పత్తులు అమ్మినా, వారిచేత అమ్మించినా చట్టరీత్యా నేరమన్నారు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్, మున్సిపల్, గ్రామ పంచాయతీ, వాణిజ్యపన్నుల అధికారులు, పోలీసులు ఎప్పటికప్పుడూ పర్యవేక్షిస్తూ పొగాకు ఉత్పత్తుల నిషేధ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జేసీ ఆదేశించారు. సమావేశంలో ఏఎస్పీ ఉదయరాణి, నోడల్ అధికారి పద్మావతి, డీఎంహెచ్ఓ యాస్మిన్, వ్యవసాయ శాఖ జేడీ మురళీకృష్ణ, విద్యాశాఖ ఏడీ విజయలక్ష్మి, కార్మిక శాఖ అధికారి రమాదేవి, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు. పొగాకు ఉత్పత్తుల నిషేధ చట్టానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను జేసీ ఆవిష్కరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ నాగలక్ష్మి

పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక



ఇంటర్వ్యూలకు హాజరైన దరఖాస్తుదారులు



లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

కొత్తపట్నం:

కార్పొరేషన్ల ద్వారా రుణాల మంజూరుకు లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేస్తామని ఎంపీడీఓ బి.ఇందురేఖ అన్నారు. ఎస్సీ, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. దరఖాస్తు చేసుకున్న 114 మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా వారి పత్రాలు పరిశీలించారు. కార్యక్రమంలో కొత్తపట్నం సిండికేట్ బ్యాంక్ మేనేజర్ పరుశురాముడు, అల్లూరు గ్రామీణ బ్యాంక్ మేనేజర్ మురహర రెడ్డి, ఈతముక్కల ఇండియన్ బ్యాంక్ మేనేజర్ మోహన్‌కృష్ణ, మడనూరు సెంట్రల్ బ్యాంక్ అఫ్ ఇండియా బ్యాంక్ మేనేజర్ ఎస్‌బీ సురేష్‌బాబు, ఈఓఆర్డీ పి.అజిత, మండల ఉపాధ్యాక్షుడు ఆళ్ల రవీంద్రారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూలకు 418 మంది హాజరు

ఒంగోలు అర్బన్ : ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీలకు రుణాలకు సంబంధించి బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. నగరపాలక ఉద్యోగులతో కలిసి బ్యాంకర్లు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మైనార్టీలకు సంబంధించి మొత్తం 103 మందిని ఎంపిక చేయనున్నట్లు అధికారులు తెలిపారు. మొత్తం 1324 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 418 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. 33 బ్యాంకులకు కాను 22 బ్యాంకులు ఇంటర్వ్యూలకు హాజరైనట్లు నగరపాలక సంస్థ అధికారులు తెలిపారు. బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు సంబంధించి గురువారం నగరపాలక కార్యాలయంలో ఇంటర్వ్యూలు జరుగుతాయిని అధికారులు తెలిపారు. దరఖాస్తుదారులు హాజరై ఇంటర్వ్యూలో పాల్గొనాలని కోరారు.

తాగునీటి సమస్యా..
ఈ నంబర్లకు ఫోన్ చేయండి

ఒంగోలు అర్బన్ : సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల్లో నీరు అడుగంటిపోవడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై నగరపాలక సంస్థ దృష్టి సారించినట్లు నగరపాలక సంస్థ మున్సిపల్ ఇంజినీర్ ఒక ప్రకటనలో తెలిపారు. నీటి సరఫరా కోసం ట్యాంకర్ల సంఖ్యను పెంచినట్లు పేర్కొన్నారు. డివిజన్ల వారీగా ఇంజినీరింగ్ విభాగంలోని ఇంజినీర్లను కేటాయించి నీటి సమస్యనుపర్యవేక్షిస్తూ అవసరమైన ప్రాంతాలకు ట్యాంకర్లను పంపేలా చర్యలు తీసుకున్నట్లు తెలపారు. అందుకు డివిజన్ల వారీగా అసిస్టెంట్ ఇంజినీర్లను కేటాయించినట్లు తెలిపారు.

1 నుంచి 9వ డివిజన్ వరకు 9849110120, 10 నుంచి 16 వరకు 9549908064, 17 నుంచి 21 వరకు 9849906590, 22 నుంచి 27, 30, 31వ డివిజన్లకు 9849907844, 28,29, 32 నుండి 36 వరకు 9100914177, 37 నుండి 42 వరకు 9849803790, 43 నుంచి 50 వ డివిజన్ వరకు 9849907314 నంబర్లను సంప్రదించాలని కోరారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

ఒంగోలు కల్చరల్: తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో సనాతన ధార్మిక విజ్ఞాన పరీక్షల పేరిట నిర్వహించిన ధర్మపరిచయం, ధర్మప్రవేశిక పోటీల విజేతలకు బుధవారం స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటైన కార్యక్రమంలో బహుమతులు అందచేశారు. ధర్మపరిచయం పోటీలో కె. అనూష, పి. విష్ణుప్రియ (ఒంగోలు), కె. భువనదీప్తి (ఉప్పుగుండూరు), ధర్మప్రవేశిక పోటీలో ఎన్ సాయిశరణ్య, (కరవది), ఎం ప్రియాంక (ఉప్పుగుండూరు), ఎం అనూష (రాచర్ల) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందుకున్నారు. కల్యాణ మండపం మేనేజర్ బి. విజయనిర్మల, ప్రోగ్రాం అసిస్టెంట్ రావినూతల రామకృష్ణ బహుమతులు అందచేసారు. విజేతలకు అభినందనలు తెలిపారు.

అనాథ పిల్లలకు యూనిఫాం పంపిణీ



అనాథ పిల్లలకు యూనిఫాం అందజేస్తున్న దృశ్యం

కొత్తపట్నం: స్థానిక బొమ్మిశెట్టి సీతమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న అనాథ పిల్లలకు చిన్నయ తపోవన్ ఆశ్రమం స్వామిజీ రుషికేష్ ఆధ్వర్యంలో యూనిఫాం పంపిణీ చేశారు. పాఠశాలలో చదువుతున్న 70 మందికి యూనిఫాం అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంఈఓ వై.వెంకట్రావు, ఇన్‌చార్జి హెచ్‌ఎం బి.నాగభూషణం, రికార్డు అసిస్టెంట్ ఆంజనేయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భయపెట్టిన ఈదురుగాలులు

దేవరంపాడు (ఒంగోలు రూరల్):



ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలలో భారీ వర్షానికి కూలిపోయిన టెంట్

దేవరంపాడు సత్యాగ్రహ విజయస్థూపం వద్ద టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి ఉత్సవాలు జరుగుతున్న సమయంలో ఒక్కసారిగా ఈదురుగాలులు రావడంతో అధికారులు భయాందోళనకు లోనయ్యారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఒంగోలు నగరం నుంచి విద్యార్థులను బస్సుల్లో తీసుకువచ్చారు. కార్యక్రమం జరుగుతున్న సమయంలో ఈదురుగాలలు రావడంతో ఉపాధ్యాయులు విద్యార్థులను బస్సుల్లో చేర్చి ఎలాంటి ప్రమాదం లేకుండా చూశారు. జిల్లా, మండలస్థాయి అధికారులు, మీడియా ప్రతినిధులు తలదాచుకున్న భారీ టెంట్ పెనుగాలులు, వర్షానికి ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. దీంతో అధికారులు వర్షంలో తడిసిపోయారు. సత్యాగ్రహం విజయ స్థూపం నుంచి బొద్దులూరిపాలెం వరకు మట్టిరోడ్డు కావడంతో అధికారుల వాహనాలు చాలా ఇబ్బందికి గురయ్యాయి.

న్యాయవాద చట్ట సవరణను విరమించుకోవాలి



నిరసన తెలియజేస్తున్న న్యాయవాదులు

ఒంగోలు సెంట్రల్: న్యాయవాద వృత్తి, స్వతంత్రతను దెబ్బతీసే న్యాయవాదుల చట్ట సవరణ బిల్లు –2017ను న్యాయవాదులంతా ఐక్యంగా ఎదుర్కోవాలని అఖిల భారత న్యాయవాదుల సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యులు యడవల్లి రమేష్ డిమాండ్ చేశారు. స్థానిక జిల్లా కోర్టు ముందు బుధవారం నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చట్టం వల్ల న్యాయవాదులు తమ నిరసనను తెలిపే హక్కు కోల్పోతారన్నారు. విదేశీ న్యాయవాదులకు, న్యాయసలహా సంస్థలకు అవకాశం కల్పించినట్లు అవుతుందన్నారు. కార్యక్రమంలో ఐలు జిల్లా అధ్యక్షుడు కె. శంకర్‌కుమార్, కోశాధికారి ఎం రహీం బేగ్, న్యాయవాదులు జీవీ సాగర్, పి. అజయ్‌గౌడ్, పోతురాజు, గురుమోహన్, జి.శ్రీనివాసరావు, సూర్యనారాయణ పాల్గొన్నారు.

క్లుప్తంగా...

సెయింట్ థెరిస్సాలో ఉచిత వైద్య శిబిరం

ఒంగోలుటూటౌన్: మారెళ్ల వెంకటేశ్వర్లు 14వ వర్ధంతి సందర్భంగా స్థానిక సెయింట్‌థెరిస్సాలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కిమ్స్ వైద్యులు రోగులకు వైద్య సేవలందించారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. తొలుత మారెళ్ల వెంకటేశ్వర్లు చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అధ్యక్షత వహించారు. రామకృష్ణపరమహంస, బ్రహ్మానందం, యక్కల తులసీరావు, టి. అరుణ, మారెళ్ల నరసింహారావు, బంగారయ్య, రామకృష్ణ, వెంకటరావు, సీపీఎం నాయకులు జి.రమేష్, డాక్టర్ కె. బాలచంద్రం, ఎన్‌సీసీ ఆఫీసర్ బొంతు ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితో ఉత్తమ ఫలితాలు

కరవది(ఒంగోలు రూరల్): సమష్టి కృషితో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని ఒంగోలు డిప్యూటీ ఈఓ ఏ దయానందం అన్నారు. స్థానిక జెడ్పీ హైస్కూల్‌ను బుధవారం సాయంత్రం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఈఓ విద్యాభివృద్ధిపై సమీక్షించారు. సమీక్ష అనంతరం పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను హెచ్ఎం ఆయనకు వివరించారు. పాఠశాల హెచ్‌ఎం సొంత నిధులతో ఫ్లోరింగ్, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు, నీటి ట్యాప్ కనెక్షన్లు ఏర్పాటు చేయడంపై అభినందించారు.

ఆంధ్రకేసరి జయంతి ఉత్సవాల బహిష్కరణ

హామీల అమలు చేయకపోవడంపై గ్రామస్తుల మండిపాటు

దేవరంపాడు(ఒంగోలు రూరల్):

ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 146వ జయంతి వేడుకలను దేవరంపాడు గ్రామస్తులు బహిష్కరించారు. 2014లో జయంతి వేడుకల సందర్భంగా అప్పటి రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి శిద్దా రాఘవరావు ఉప్పుసత్యా గ్రహ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. దేవరంపాడు నుంచి ఉప్పు సత్యాగ్రహ శిబిరం వరకు వరకు తారురోడ్డు నిర్మాణం, సత్యాగ్రహం స్థలం చుట్టూ ప్రహరీ నిర్మాణం, మ్యూజియం నిర్మిస్తామని హామీ ఇచ్చినా నేటికీ అమలుకు నోచుకోలేదు.

గత సంవత్సరం ఇదే సందర్భంలో వచ్చిన జేసీ హరిజవహర్‌లాల్ కూడా ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు నివేదిక పంపిస్తామని హామీ ఇచ్చినా నేటికీ అతీగతీ కరువైంది. దీంతో ప్రజాప్రతినిధులు, అధికారుల తీరుకు నిరసనగా గ్రామస్తులు, స్వాతంత్ర్య సమరయోధులు, వారి కుటుంబ సభ్యులు కార్యక్రమాన్ని బహిష్కరించారు. కొందరు మండలస్థాయి అధికారులు వెళ్లి హాజరు కావాలని కోరగా ఆ బురదలో రమ్మనడం మీకు న్యాయమా అని ప్రశ్నించడంతో నిరాశతో వెనుదిరిగారు.

ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?



ఎం. సైదులు
సబ్జెక్టు నిపుణులు

జనరల్ స్టడీస్
ఫిజికల్ సైన్స్ ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. థర్మామీటర్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) సెల్సియస్ 2) ఫారన్‌హీట్
3) కెల్విన్ 4) గెలీలియో

2. ఉష్ణోగ్రతకు S.I. ప్రమాణం ఏది?
1) కెల్విన్ 2) సెల్సియస్
3) ఫారన్‌హీట్ 4) జౌల్

3. సెల్సియస్ స్కేల్‌లో 0°C సరిసమాన విలువ కెల్విన్ స్కేల్‌లో?
1) 273k 2) 273.15k
3) 275.15k 4) 270k

4. సెల్సియస్ స్కేల్, ఫారన్‌హీట్ స్కేల్‌లు ఏ ఉష్ణోగ్రత వద్ద సమానంగా ఉంటాయి?
1) 4° 2) –4° 3) 40° 4) –40°

5. ద్రవ థర్మామీటర్‌ల కంటే వాయు థర్మామీటర్‌లు సున్నితత్వాన్ని కలిగి ఉంటాయి. కారణం?
1) వాయువులు స్వల్ప విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
2) వాయువులు అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
3) వాయువులు అధిక వ్యాకోచ గుణకం కలిగి ఉంటాయి
4) వాయువులు తేలికగా ఉంటాయి

6. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 25°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రత వ్యత్యాసం ఎంత?
1) 25°F 2) 45°F
3) 60°F 4) 70°F

7. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రత విలువ 25°C అయితే ఫారన్‌హీట్ స్కేల్‌లో సూచించే ఉష్ణోగ్రత ఎంత?
1) 25°F 2) 45°F
3) 67°F 4) 77°F

8. సెల్సియస్ స్కేల్‌లో పరమ శూన్య ఉష్ణోగ్రత విలువ ఎంత?
1) –200°C 2) –273.15°C
3) –373.15°C 4) –32°C

9. ఒక థర్మామీటర్‌లో నీటి ఘనీభవన, బాష్పీభవన స్థానాలు వరుసగా 20°C, 150°C. సెల్సియస్ స్కేల్‌లో 60°C ఇస్తే థర్మామీటర్‌లో సమానమైన విలువ ఎంత?
1) 110° 2) 88°
3) 78° 4) 60°

10. ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?
1) –200°C నుంచి 1600°C
2) –200°C నుంచి 1200°C
3) –200°C నుంచి 800°C
4) –0°C నుంచి 1200°C

11. 400°C క్రమంలో ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే థర్మామీటర్ ఏది?
1) పాదరస థర్మామీటర్
2) ఆల్కహాల్ థర్మామీటర్
3) రేడియేషన్ థర్మామీటర్
4) థర్మోకపుల్ (ఉష్ణయుగ్మ) థర్మామీటర్

12. పాదరస థర్మామీటర్‌ను ఉపయోగించి కొలవగలిగే ఉష్ణోగ్రత విలువ?
1) 260°C 2) 100°C
3) 360°C 4) 500°C

13. ఒక వస్తువు ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం –50°C అయితే, కెల్విన్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
1) 50K 2) 60K
3) 70K 4) 323K

14. ఉష్ణ వికిరణ తీవ్రతను కొలవడానికి ఉపయుక్తకరమైన పరికరం?
1) స్థిర ఘనపరిమాణ వాయు థర్మామీటర్
2) ద్రవ థర్మామీటర్
3) థర్మోపైల్ 4) పైవేవీకావు

15. సూర్యుడి ఉష్ణోగ్రతను కొలవడానికి ఉపయోగపడే పరికరం?
1) ప్లాటినం థర్మామీటర్
2) పైరోమీటర్
3) వాయు థర్మామీటర్
4) ఆవిరి పీడన థర్మామీటర్

16. కింది వాటిలో సరైన వాక్యాలు ఏవి?
ఎ) సెల్సియస్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
బి) ఫారన్‌హీట్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 180
సి) కెల్విన్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

17. మానవుని శరీర ఉష్ణోగ్రత?
1) 37°F, 98.4°K, 310°C
2) 37°F, 98.4°C, 98.4°K
3) 37°C, 98.4°K, 310°F
4) 37°C, 98.4°F, 310°K

18. ఉష్ణశక్తికి S.I. ప్రమాణం ఏది?
1) కెలోరీ 2) జౌల్
3) కిలోకెలరీ 4) కెల్విన్

19. ప్రమాణ ద్రవ్యరాశి ఉన్న ఒక పదార్థం ఉష్ణోగ్రతను 1°Cకు పెంచడానికి కావలసిన ఉష్ణశక్తిని ఏమంటారు?
1) విశిష్టోష్ణం
2) మొత్తం శక్తి 3) గుప్తోష్ణం
4) ద్రవీభవన గుప్తోష్ణం

20. సెల్సియస్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలో వ్యత్యాసం 10°C అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
1) 18°F 2) 21°F
3) 10°F 4) 15°F

21. కింది వాటిలో సరైంది ఏది?
1) $\alpha : \beta : \gamma = 1 : 3 : 2$
2) $\alpha : \beta : \gamma = 3 : 2 : 1$
3) $\alpha : \beta : \gamma = 2 : 3 : 1$
4) $\alpha : \beta : \gamma = 1 : 2 : 3$

22. ఒక వృత్తాకార రాగి బిళ్ల మధ్య భాగంలో రంధ్రం చేశారు. ఈ రాగి బిళ్లను వేడి చేస్తే రంధ్రం వ్యాసం ఏమవుతుంది?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు ఉండదు
4) పైవేవీకాదు

23. కింది వాటిలో అత్యధిక విశిష్టోష్ణం ఉన్న పదార్థం ఏది?
1) ఇనుము 2) నీరు
3) రాగి 4) పాదరసం

24. గుప్తోష్ణం ప్రమాణం ఏది?
1) cal–gr 2) cal/°c
3) cal/gr 4) పైవేవీకావు

25. కెలోరి మీటర్‌ను సాధారణంగా దేనితో తయారు చేస్తారు?
1) రాగి 2) ఇత్తడి
3) అల్యూమీనియం 4) జింక్

26. 1 Cal = ?
1) 4186 J 2) 418.6 J
3) 41.86 J 4) 4.186 J

27. 1 Joule = ?
1) 0.28 Cal 2) 0.32Cal
3) 0.24 Cal 4) 4.2 Cal

28. అత్యధిక ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే సాధనం?
1) పైరోమీటర్ 2) థర్మామీటర్
3) బోలోమీటర్ 4) కెలోరీమీటర్

29. కింది వాటిలో ఏ ద్రవ పదార్థాన్ని 4°C నుంచి 0°Cకు చల్లార్చినప్పుడు సంకోచానికి బదులుగా వ్యాకోచిస్తుంది?
1) ఆల్కహాల్ 2) నీరు
3) పాదరసం 4) నూనె

30. నీటిని 0°C నుంచి 10°C వరకు వేడి చేస్తే, దాని ఘనపరిమాణం?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మొదట పెరిగి తర్వాత తగ్గుతుంది
4) మొదట తగ్గి తర్వాత పెరుగుతుంది

31. ఒక వాయువు సమోష్ణోగ్రతా ప్రక్రియలో స్థిరంగా ఉన్న భౌతిక అంశం ఏది?
1) పీడనం 2) ఉష్ణోగ్రత
3) సాంద్రత 4) 1, 3

32. మంచు ద్రవీభవన స్థానం..?
1) పీడనానికి అనులోమానుపాతంలో ఉంటుంది
2) పీడనానికి విలోమానుపాతంలో ఉంటుంది
3) ఎలాంటి మార్పు ఉండదు
4) పైవేవీ కాదు

33. ప్రెషర్ కుక్కర్‌లో ఆహార పదార్థాలు తొందరగా ఉడుకుతాయి. కారణం?
1) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం కూడా పెరుగుతుంది
2) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది
3) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీరు మరిగే స్థానం పెరుగుతుంది
4) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది

34. ఎత్తైన ప్రదేశాల వద్ద ఆహార పదార్థాలు ఉడికించడం కష్టతరం. కారణం?
1) గాలిలో ఆక్సిజన్ తక్కువగా ఉండటం
2) అధిక ఉష్ణశక్తిని అందించడం వల్ల ఉష్ణోగ్రతలు తగ్గిపోవడం
3) వాతావరణంలో పీడనం తగ్గడం వల్ల మరిగే స్థానం కూడా తగ్గిపోవడం
4) అధిక తేమ కలిగి ఉండటం

35. కింది వాటిలో ఆహార పదార్థాలు ఉడకడానికి అధిక సమయం పట్టే ప్రదేశం?
1) సముద్రమట్టం వద్ద
2) సిమ్లా వద్ద 3) ఎవరెస్ట్ శిఖరం వద్ద
4) ప్రెషర్ కుక్కర్‌లో

36. పరిపూర్ణ కృష్ణ వస్తువు శోషణ సామర్థ్యం విలువ?
1) 1 2) 0
3) అనంతం 4) –1

37. ఒక వస్తువు ఉష్ణోగ్రత 85°C నుంచి 80°C వరకు తగ్గడానికి పట్టే కాలం 5 నిమిషాలు. ఆ వస్తువు 80°C నుంచి 75°Cకు తగ్గడానికి పట్టేకాలం సుమారుగా?
1) 5 నిమిషాల కంటే తక్కువ
2) 5 నిమిషాల కంటే ఎక్కువ
3) 5 నిమిషాలు 4) పైవేవీకావు

38. 30°C వద్ద వాతావరణంలో ఒక వస్తువు 60°C నుంచి 50°C కు చల్లారడానికి 10 నిమిషాలు పట్టింది. 10 నిమిషాల తర్వాత 50°C వద్ద అదే వస్తువు ఉష్ణోగ్రత సుమారుగా?
1) 40°C కంటే తక్కువ
2) 40°C కంటే ఎక్కువ
3) 40°C 4) చెప్పలేం

39. ఉన్ని వస్త్రాలు శరీరానికి వెచ్చదనాన్ని ఇస్తాయి. కారణం?
1) ఉన్ని.. శరీరంలో ఉష్ణోగ్రతను పెంచుతుంది
2) ఉన్ని అథమ ఉష్ణవాహకం, కాబట్టి శరీరం నుంచి ఉష్ణాన్ని ప్రసారం చేయనీయదు
3) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని ఉన్ని శోషించుకుంటుంది
4) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని వ్యతిరేకిస్తుంది

40. కింది వాటిలో ఉష్ణశోషణం లేదా ఉష్ణ ఉద్గారం జరగని ప్రక్రియ?
1) సమ ఘనపరిమాణ
2) సమపీడన 3) సమోష్ణోగ్రత
4) స్థిరోష్ణక

41. కణాల కదలిక వల్ల జరిగే ఉష్ణప్రసారాన్ని ఏమంటారు?
1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
3) ఉష్ణ వికిరణం 4) తరంగ చలనం

42. భూమి వేడెక్కడం అనేది ఏ ప్రక్రియకు సంబంధించింది?
1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
3) ఉష్ణ వికిరణం 4) పైవన్నీ

43. థర్మాస్ ఫ్లాస్క్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) ఆర్కిమెడీస్ 2) ఆల్బర్ట్ ఐన్‌స్టీన్
3) న్యూటన్ 4) జేమ్స్ డీవార్

44. థర్మాస్ ఫ్లాస్క్‌ను బాగా కుదిపితే దానిలో ఉన్న ద్రవం ఉష్ణోగ్రత ఏమవుతుంది?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు చెందదు
4) ద్రవ స్వభావంపై ఆధారపడి ఉంటుంది

45. వాహనాల్లోని రేడియేటర్‌లో నీటిని శీతలకారిణిగా ఉపయోగిస్తారు. ఎందుకు?
1) స్వల్ప సాంద్రత కలిగి ఉంటుంది
2) అధిక బాష్పీభవన స్థానం కలిగి ఉంటుంది
3) అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటుంది
4) సులభంగా లభ్యమవుతుంది

46. ఒక తెల్లని, నునుపు తలం లక్షణం ఏది?
1) ఉత్తమ శోషణం, అథమ పరావర్తనం
2) అథమ శోషణం, అథమ పరావర్తనం
3) ఉత్తమ శోషణం, ఉత్తమ పరావర్తనం
4) అథమ శోషణం, ఉత్తమ పరావర్తనం

47. నీటిని 10°C నుంచి 0°C వరకు చల్లార్చితే, దాని ఘనపరిమాణంలో కలిగే మార్పు?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మొదట పెరిగి, తర్వాత తగ్గుతుంది
4) మొదట తగ్గి, తర్వాత పెరుగుతుంది

48. ఒక పదార్థం ఘనస్థితి నుంచి నేరుగా వాయు స్థితికి మారే ప్రక్రియను ఏమంటారు?
1) ఘనీభవనం 2) నిక్షేపణం
3) ఉత్పతనం 4) ద్రవీభవనం

49. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణవాహకం ఏది?
1) పాదరసం 2) వెండి
3) బెంజీన్ 4) ఇనుము

50. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణ బంధకం ఏది?
1) వెండి 2) చెక్క
3) మానవుని శరీరం 4) వజ్రం

51. శీతాకాలంలో చేతి పంపు గొట్టాల ద్వారా వచ్చే నీరు వెచ్చగా అనిపిస్తుంది. కారణం?
1) మన శరీరం చల్లగా ఉండటం
2) వాతావరణంలో ఉన్న ఉష్ణశక్తిని నీరు గ్రహించడం వల్ల
3) భూమి లోపల ఉష్ణోగ్రతలు బయటి వాతావరణంలో ఎంటే ఎక్కువగా ఉండటం
4) పైవన్నీ

52. రాత్రివేళలో ఎడారి ప్రదేశాలు భూ ఉపరితలంపై కంటే చల్లగా ఉంటాయి. కారణం?
1) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణ ఉద్గారం చేస్తుంది
2) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణశోషణం చేసుకుంటుంది
3) ఇసుక ఎల్లప్పుడూ చల్లగానే ఉంటుంది
4) 1, 2

53. ఉష్ణోగ్రత పెరిగితే కాంతి వేగం..?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు చెందదు 4) చెప్పలేం

54. కింది వాటిలో ఉత్తమ ఉష్ణవాహకం ఏది?
1) ఆల్కహాల్ 2) పాదరసం
3) ఈథర్ 4) నీరు

సమాధానాలు

1) 4	2) 1	3) 2	4) 4	5) 1
6) 2	7) 4	8) 2	9) 3	10) 2
11) 4	12) 3	13) 1	14) 3	15) 2
16) 4	17) 4	18) 2	19) 1	20) 1
21) 4	22) 1	23) 2	24) 3	25) 1
26) 4	27) 3	28) 1	29) 2	30) 4
31) 2	32) 2	33) 1	34) 3	35) 3
36) 1	37) 2	38) 2	39) 2	40) 4
41) 2	42) 4	43) 4	44) 1	45) 3
46) 4	47) 4	48) 3	49) 2	50) 4
51) 3	52) 1	53) 3	54) 2	

What is the profession of W?



K.M. Jaya Rao
Subject Expert, Hyderabad.



Model Questions

Directions (Q.No.1-6): Read the following information carefully and answer the questions that follow.

There are eight friends P, Q, R, S, T, U, V and W who live in the same locality in a metropolitan city. Each person pursues a different profession - Author, Lawyer, Doctor, Engineer, Choreographer, Auditor, Professor & Teacher - but not necessarily in the same order. Each person is adept at playing different musical instruments - Flute, Guitar, Harmonium, Saxophone, Sitar, Tabla, Trumpet and Violin - butnot necessarily in the same order.

i) P, who plays tabla, is neither a Choreographer nor a professor, whereas Q is a Lawyer and plays violin. Engineer plays flute. R plays neither guitar nor flute. S does not play harmonium.

ii) Author plays saxophone. The lady who plays guitar is a renowned doctor.

iii) One who plays harmonium is a teacher whereas T and U play trumpet and saxophone respectively. Neither S nor V is an Engineer nor they play Sitar.

iv) R is neither a Choreographer nor an Auditor.

1. Who among the following is a Teacher?
1) Data inadequate
2) V 3) W 4) R
5) None of these

2. What is the profession of W?
1) Data inadequate
2) Teacher 3) Engineer
4) Professor 5) None of these

3. One who plays tabla is:
1) Auditor 2) Lawyer
3) Choreographer
4) Teacher 5) None of these

4. Which of the following pairs represents the person associated with harmonium and flute respectively?
1) W and V 2) V and W
3) P and R 4) Data inadequate
5) None of these

5. Which of the following is correctly matched?

Person	Instrument	Profession
1) R	Guitar	Professor
2) S	Sitar	Doctor
3) T	Trumpet	Author
4) U	Saxophone	Choreographer

5) None of these

6. Who among the following is Professor?
1) T 2) V 3) W
4) R 5) None of these

Directions (Q.No.7-12): Read the following information fully and answer the questions given below.

Ten friends R, S, T, U, V, M, N, O, P and Q are sitting in two opposite rows, facing each other. Each row has five persons.

- S, who is immediate left of U, is opposite to Q.
- T and N are diagonally opposite to each other.
- V, facing south, is opposite to O who is just next right of M.
- N is immediate right of Q.
- M is at one end of the line.
- P is exactly between N and M in a row.

7. Who is sitting immediate right of O?
1) Q 2) N 3) M
4) P 5) Data inadequate

8. If R shifts to the place of V, V shifts to the place of N, and N shifts to the place of R, then who will be the third to the left of the person opposite to O?
1) Q 2) P 3) V
4) U 5) N

9. Which of the following pair is diagonally opposite to each other?
1) VQ 2) SO 3) RN
4) RM 5) SQ

10. Who is third to the right of S?
1) U 2) T 3) V
4) O 5) M

11. In the original arrangement who is sitting just opposite to N?
1) S 2) R 3) T
4) U 5) V

12. In which of the following combinations is the second person sitting second to the left of the first person?
1) SR 2) NP 3) TV
4) OP 5) RV

Direction (Q.No.13-15): Study the following information to answer the given questions.

In a family of six persons, there are two couples.

The Lawyer is the head of the family and has only two sons - Mukesh and Rakesh - both teachers. Mrs. Reena and her mother-in-law both are Lawyers

Mukesh Wife is a Doctor and they have a son, Ajay.

13. Which of the following is definitely a couple?
1) Lawyer - Teacher
2) Doctor - Lawyer
3) Teacher - Teacher
4) Can't be determined
5) None of these

14. What is the profession of Rakesh's wife?
1) Teacher 2) Doctor 3) Lawyer
4) Can't be determined
5) None of these

15. How many male members are there in the family?
1) Two 2) Three 3) Four
4) Can't be determined
5) None of these

Directions (Q.No.16-20): In each of the questions below, a group of letters is followed by four combinations of digit symbol coded letters, (16), (17), (18), (19) and (20). You have to find out which of the combinations correctly represents the group of letters based on the following digit symbol code and combinations that follow, based on the given conditions.

Letters	P	M	R	E	T	A	H	I	N	J	U	B	K	O
Digits/ Symbols	2	9	%	1	#	8	6	@	3	©	7	4	$	5

Conditions:

i) If the first letter is a consonant and the last letter is a vowel, both are to be coded as Δ

ii) If the first letter is a vowel and the last letter is a consonant both are to be coded as δ

iii) If the first letter as well as last letter is a vowel, then their codes are to be interchanged.

iv) If the first letter as well as the last letter, and the second letter as well as the last but one letter are consonants then the codes for the first letter and the last letter are to be interchanged.

16. EPHABL
1) δ82648 2) δ24688
3) δ26488 4) δ28648
5) δ26848

17. JMEUON
1) 39175© 2) ©17953
3) ©97153 4) ©91753
5) None of these

18. BTJAPK
1) 4#©82$ 2) $#©284
3) $#©824 4) $2©8#4
5) None of these

19. ARKHBU
1) 7 % 6 $ 4 8 2) 7 % $ 6 4 8
3) 8 % $ 6 4 7 4) 7 $ % 6 4 8
5) None of these

20. MTRABU
1) Δ#%84Δ 2) Δ#%48Δ
3) 9#%84Δ 4) Δ#%847
5) None of these

Directions (Q.No.21-22): Each of the questions are below consists of a question and two statements numbered I and II given below it. You have to decide whether the data provided in the statements are sufficient to answer the question. Read both the statements and Give answer:

1) If the data in statement I alone is sufficient to answer the question, while the data in statement II alone is not sufficient to answer the question
2) If the data in statement II alone is sufficient to answer the question, while the data in statement I alone is not sufficient to answer the question.
3) If the data either in statement I alone or in statement II alone is sufficient to answer the question.
4) If the data in both the statements I and II together are not sufficient to answer the question
5) If the data in both the statements I and II together are necessary to answer the question.

21. On which day was Yasir born? (His date of birth is February 29)
I. He was born between year 2005 and 2011
II. He will complete 4 years on February 29, 2012

22. Out of 64 students 38 play both chess and cricket. How many students play only chess?
I. Out of 64 students, 22 students play any game. 4 students play only cricket.
II. Out of 64 students, 20 are girls and 10 of them don't play any game.

Directions (Q.No. 23-25): Read the following information/ statement carefully and answer the questions.

23. Which of the following expressions follows if the given expression '$A < C \geq B = D \leq E$' is definitely true?
1) $A \leq D$ 2) $E = C$ 3) $D > C$
4) $E < B$ 5) None

24. In which of the following expressions will the expression '$L > P$' be definitely false?
1) $L > M \geq N = P$
2) $P = N \geq L > M$
3) $P \leq M \leq N < L$
4) $L > M = N \geq P$
5) All are false

25. Which of the following symbols should be placed in the blank spaces respectively (in the same orderfrom left to right) in order to complete the given expression in such a manner that '$V > Z$' definitelyholds true?
V _ W _ X _ Z
1) <, ≤, = 2) >, ≥, <
3) =, <, ≤ 4) >, ≥, >
5) None of these

Key with Explanations

(1-6):

P	Auditor	Tabla
Q	Lawyer	Violin
R	Professor	Sitar
S	Doctor	Guitar
T	Choreographer	Trumpet
U	Author	Saxophone
V	Teacher	Harmonium
W	Engineer	Flute


1) 2 2) 3 3) 1
4) 2 5) 5 6) 4

(7-12):

T	V	U	S	R
↑	↑	↑	↑	↑
M	O	P	Q	N

7) 4 8) 5 9) 4
10) 2 11) 2 12) 2

(13-15):



13) 1 14) 3 15) 2 16) 5
17) 4 18) 3 19) 2 20) 1

(21-22):

21) 3; Yasir was born in the leap year. The leap year between 2005 and 2011 is 2008. Hence, Yasir was born in the year 2008. Hence, I follows.
As Yasir completes 4 years on February 29, 2102, it can be clearly understood that he was born in 2008. Hence, II follows. Hence, either I or II follows.


22) 1; Only I follows.


23) 5; None of the expression follows.

24) 2; $P = N \geq L > M$. Hence, $P > L$ is definitely true and $L > P$ is definitely false.

25) 4; $V > W \geq X > Z$. Hence, $V > Z$

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



నాన్నా చెప్పవా?

నీడలో ఉన్న వస్తువుకి నీడ ఎలా పడుతుంది?



ఏదైనా ఒక వస్తువుపైపడే కాంతి ఆ వస్తువుకు ఉండే భౌతిక స్వభావాన్ని అనుసరించి దాని ద్వారా చొచ్చుకొని పోవడం, వివిధ దిశల్లోకి పరావర్తనం చెందడం, లేదా ఆ వస్తువుచే శోషింప బడడం పీల్చివేయబడడం) జరుగుతుంది. ఆయా వస్తువుల స్వభావాన్ని బట్టి ఈ మూండిట్లో ఏదో ఒకటి జరగ వచ్చు, లేదా ఈ మూడు ప్రక్రియలు వివిధ నిష్పత్తులలో చోటుచేసుకో వచ్చు. ఒక వస్తువు ద్వారా కాంతి ప్రయాణించలేనప్పుడు ఆ వస్తువు తాలూకు నీడ... ఆ వస్తువుపై కాంతి పడిన దిశకు రెండోవైపున పడుతుంది. అయితే సూర్యుడు లాంటి ఒక పెద్దశక్తివనరు నుంచి కాంతి వస్తున్నప్పుడు ఆ కాంతి తావరణంలోనూ, పరిసరాలలోని వివిధ భౌగోళిక స్వరూపాల వల్ల, కృత్రిమ కట్టడాలవల్ల అన్ని దిశలకూ చెదురుతుంది. ఇలా పరిసరాల లోని శిలలు, చెట్టు చేమలు తదితరాల వల్ల చెదిరిన కాంతి 'నీడలో ఉన్న వస్తువు'పై పడినప్పుడు, ఆ వస్తువు కూడా మొదటి వస్తువులాగా కాంతిని తన గుండాపోనివ్వనిది అయినప్పుడు... అప్పటికే నీడలోఉన్న వస్తువుకి కూడా మరో నీడ ఏర్పడుతుంది. అయితే మొదటి వస్తువునీడలాగా ఈ నీడ సాంద్రంగా ఉండక, ఉండీ లేనట్లుగా కనిపిస్తుంది. ఉదాహరణకు మేఘం తాలూకునీడలో ఉండే ఓ పెద్ద బండరాయి పైన,దూరంగా ఉన్న మరో శిలపైన పడిన సూర్యకాంతి పరావర్తనం చెంది పడడం వల్ల, ఆ బండరాయి నీడలో ఉన్నప్పటికీ దానికి మరోనీడ ఏర్పడుతుంది.

మీకు తెలుసా?

పాలపుంత మొదలు నుంచి చివరకు కాంతివేగంతో ప్రయాణించినా లక్ష యేళ్లు పడుతుంది




అమెరికాలో సెలవుల్లో విశ్రాంతి తీసుకోవడాన్ని నామోషీగా భావిస్తారు



స్మార్ట్‌ఫోన్ ఉన్నవాళ్లు ఫేస్‌బుక్‌ను రోజులో సగటున 14సార్లు చూస్తారని సర్వేల్లో తేలింది




రంగులు వేయండి



దారి కనుక్కోండి

కింద ఉన్న కూరగాయ తన స్నేహితుల గుంపు నుంచి తప్పిపోయింది. పాపం! అది తన స్నేహితుల దగ్గరకు వెళ్లడానికి సహాయం చేస్తారా?



నగరంలో 'సురభి' చమక్కులు

ఒంగోలు సబర్బన్ :

స్థానిక కర్నూలు రోడ్డులోని విజయ కాంప్లెక్స్‌కు ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన 'సెల్ పాయింట్' షోరూంను జంటిల్‌మెన్, తదితర సినిమాల్లో హీరోయిన్‌గా నటించిన సురభి బుధవారం ప్రారంభించారు. విజయవాడ నుంచి రోడ్డు మార్గం ద్వారా ఒంగోలు చేరుకున్న సురభి.. మధ్యాహ్నం 12:17 గంటలకు రిబ్బను కత్తిరించి సెల్ పాయింట్‌ను ప్రారంభించారు. అనంతరం షోరూంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన జ్యోతులను వెలిగించి పూజలు చేశారు. సెల్‌పాయింట్ ఎండీ మోహన్‌ప్రసాద్ పాండేతో కలిసి షోరూంలోని అధునాతన సెల్‌ఫోన్లను ఆమె పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ సెల్ పాయింట్‌లో అన్నీ అధునాతన ఫోన్లు ఆకట్టుకునేలా ఉన్నాయన్నారు. మొదటిసారి ఒంగోలు వచ్చానని, జిల్లా ప్రజలు చాలా అభిమానం చూపిస్తున్నారని పేర్కొన్నారు. జంటిల్‌మెన్ సినిమాతో తెలుగులో సినిమాలు ప్రారంభించానని, ప్రస్తుతం మంచు మనోజ్ హీరోగా ఓటర్, అల్లు శిరీష్ హీరోగా బి–57 సినిమాల్లో హీరోయిన్‌గా నటిస్తూ బిజీగా ఉన్నట్లు వెల్లడించారు. సెల్ పాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ మోహన్‌ప్రసాద్ పాండే మాట్లాడుతూ 2001లో సెల్ పాయింట్ మొదటి షోరూంను విజయవాడలో ప్రారంభించామని, ఒంగోలు నూతనంగా 70వ షోరూంను ప్రారంభించామని వివరించారు. ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా మరో సెల్ పాయింట్ షోరూం ఉందన్నారు. వినియోగదారుల అభిరుచులకు తగిన విధంగా కొత్తరకం సెల్‌ఫోన్లను అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రతి కొనుగోలుపై ప్రత్యేకమైన బహుమతులు కూడా ఇస్తున్నట్లు తెలిపారు. షోరూంలోని పలు రకాల సెల్‌ఫోన్లతో సురభి సెల్ఫీలు దిగారు. ఆమెను చూసేందుకు భారీగా తరలివచ్చిన అభిమానులకు అభివాదం చేసి మాట్లాడారు. యువత కేరింతలతో కర్నూలు రోడ్డు మార్మోగింది. సురభితో సెల్ఫీల కోసం ఫ్యాన్స్ ఎగబడ్డారు.

- ఒంగోలులో 'సెల్ పాయింట్'ను ప్రారంభించిన హీరోయిన్ సురభి
- ప్రస్తుతం రెండు సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉన్నట్లు వెల్లడి
- తమ అభిమాన హీరోయిన్‌ని చూసేందుకు భారీగా తరలివచ్చిన యువత


సురభిని చూసేందుకు వచ్చిన అభిమానులు


సెల్ పాయింట్ షోరూంను ప్రారంభిస్తున్న సురభి

సెల్ఫీ విత్ గణేశ



వినాయక చవితి వచ్చేస్తోంది. బొజ్జ గణపయ్య పండుగంటే ఎలా ఉండాలి. ఇక ఊరు వాడా వేడుకలతో అదిరిపోవాలి. ఇప్పుడు సెల్ఫీల ట్రెండ్ నడుస్తోంది కదా.. అలాంటి వారి కోసమే 'సెల్ఫీ విత్ గణేశ'. మీ ఇంట్లోనో, మీ కాలనీ గణేశ్ మండపంలోనో కొలువైన గణేశుడితో మీకు నచ్చిన విధంగా సెల్ఫీ తీసుకొని మాకు వాట్స్ యాప్ చేయండి. అయితే అవి రసాయన అవశేషాలు లేని విగ్రహాలై ఉండాలి సుమా. పర్యావరణానికి హాని కలిగించని పదార్థాలతో తయారు చేసిన విగ్రహాలతో దిగిన సెల్ఫీలకే ప్రాధాన్యం. ప్రతి రోజూ మీరు పంపే వాటిలో బెస్ట్ సెల్ఫీలను 'సాక్షి' దినపత్రికలో ప్రచురిస్తాం. మీ ఫోన్ నంబరుతోపాటు, పేరు, చిరునామా పంపడం మరవద్దు.

WhatsApp
వాట్సాప్ నంబర్:
9010203645

విజయనగరం ఆలౌట్

- 196 పరుగులకు ముగించిన తొలి ఇన్నింగ్స్
- వర్షంతో ఆటకు అంతరాయం

ఒంగోలు : స్థానిక శర్మా కాలేజీ క్రికెట్ గ్రౌండులో శ్రీకాకుళం–విజయనగరం జట్ల మధ్య బుధవారం ప్రారంభమైన అండర్–16 క్రికెట్ మ్యాచ్‌లో విజయనగరం జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 196 పరుగులకు ఆలౌట్ అయింది. టాస్ గెలుచుకున్న విజయనగరం జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. ఎస్.హరీష్ 42 పరుగులు, ఎం.రవికిరణ్ 65 పరుగులు, ఎం.జయేంద్రవర్మ 33 పరుగులతో రాణించి జట్టుకు గౌరవ ప్రదమైన స్కోరు అందించారు. మొత్తం 83.4 ఓవర్లపాటు బ్యాటింగ్ చేసి 196 పరుగులకు విజయనగరం జట్టు తొలి ఇన్నింగ్స్ ముగించింది. శ్రీకాకుళం జట్టు బౌలర్ టి.విజయ్ అద్భుతంగా బౌలింగ్ చేసి 43 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. మరో బౌలర్ వరుణ్‌కుమార్ 37 పరుగులిచ్చి మరో రెండు వికెట్లు తీసి విజయనగరం జట్టు 200 పరుగుల మైలురాయి దాటకుండా అడ్డుకున్నారు.

అనంతరం శ్రీకాకుళం జట్టు తొలి ఇన్నింగ్స్ ప్రారంభించింది. కేవలం 3.1 ఓవర్లు బ్యాటింగ్ చేసి ఒక వికెట్ నష్టానికి ఆరు పరుగులు చేసింది. ఆ సమయంలో వర్షం పడటంతో ఆటకు అంతరాయం ఏర్పడింది. దీంతో తొలిరోజు మిగిలిన ఆటను నిలిపివేసినట్లు అంపైర్లు ప్రకటించారు. గురువారం శ్రీకాకుళం జట్టు తన తొలి ఇన్నింగ్స్‌ను కొనసాగించనుంది.



బ్యాటింగ్ చేస్తున్న విజయనగరం జట్టు, (ఇన్‌సెట్లో) ఐదు వికెట్లు తీసిన శ్రీకాకుళం బౌలర్ టి.విజయ్

కరాటే పోటీల్లో అపెక్స్ విద్యార్థుల ప్రతిభ

ఒంగోలు : జపాన్ షుటోరియో కరాటే స్కూల్ ఆఫ్ ఏపీ ఆధ్వర్యంలో మంగళగిరిలో నిర్వహించిన రాష్ట్ర ఇన్విటేషనల్ కరాటే చాంపియన్‌షిప్‌లో స్థానిక ఇస్లాంపేటలోని అపెక్స్ పాఠశాల చిన్నారులు సత్తా చాటారు. జూనియర్స్ కటాస్ విభాగంలో ఆయేషా సానియా, షాజిలా, సల్మాలు కాంస్య పతకాలు, సీనియర్స్ కటాస్ విభాగంలో తమీమ్, కార్తీక్, కరీంలు మూరో మూడు కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు. పతకాలు సాధించిన విద్యార్థులు, శిక్షకులు డీఎస్ కుమార్‌లను అపెక్స్ స్కూల్ డైరెక్టర్ మందాడి శ్రీనివాసరెడ్డి, ప్రధానోపాధ్యాయులు శివకోటిరెడ్డి బుధవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో అభినందించారు.


కరాటే పోటీల్లో ప్రతిభ సాధించిన అపెక్స్ చిన్నారులు

సర్కారు కప్పగంతులు
ఆరుతున్న తడిగొంతులు

జిల్లాలో తాగునీటి కష్టాలు పతాకస్థాయికి చేరాయి. భూగర్భ జలాలు అడుగంటడంతో ఉన్న బోరు బావులు, తాగునీటి పథకాలు నిర్వీర్యంగా మారాయి. జిల్లాలో సగం ప్రాంతానికి తాగునీరు అందించే నాగార్జున సాగర్ ప్రాజెక్టు సైతం వట్టిపోయింది. దీంతో ఇప్పుడు తాగునీరు ప్రశ్నార్థకంగా మారింది. వర్షాలు సకాలంలో కురవకపోతే జిల్లా వాసుల గొంతులెండటం ఖాయంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే 'వెలిగొండ ప్రాజెక్టు పూర్తయ్యుంటే..? తాగునీటి సమస్య వచ్చేదా? అన్న ప్రశ్న జిల్లా ప్రజల్లో వ్యక్తమవుతోంది. చంద్రబాబు ప్రభుత్వం గడిచిన మూడేళ్లుగా వెలిగొండ ప్రాజెక్టుపై ప్రకటనలు గుప్పిస్తోంది తప్పితే.. ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలన్న దిశగా ఆలోచన చేయడం లేదు.

– సాక్షి ప్రతినిధి, ఒంగోలు



వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో కానరాని పురోగతి

◈ 2017లో వెలిగొండ నీళ్లిస్తామని ప్రకటించిన చంద్రబాబు ◈ టీడీపీ అధికారం చేపట్టి మూడేళ్లుదాటినా సగం పనులు కూడా పూర్తి చేయని వైనం
◈ వెలిగొండ నీటి కోసం 898 గ్రామాల ప్రజల ఎదురుచూపులు ◈ ప్రకాశంలో 742, నెల్లూరులో 113, కడపలో 43, అనధికారికంగా మరో 400 గ్రామాలకు తాగునీరు

వెలిగొండే అండ..

నీటి కష్టాల నేపథ్యంలో వెలిగొండ ప్రాజెక్టు అవసరం కళ్లకు కట్టినట్లు కనిపిస్తోంది. ఈ ప్రాజెక్టు పూర్తయి ఉంటే జిల్లా వాసులకు తాగునీటి కష్టాలు దరిదాపులకు వచ్చేవి కావు. పైగా ప్రాజెక్టు నీరు కాబట్టి జిల్లాను పట్టి పీడిస్తున్న ఫ్లోరైడ్ నుంచి బాధితులను గట్టెక్కించే అవకాశం కలిగేది. కిడ్నీ వ్యాధి బాధితుల కష్టాలకు ఉపశమనం లభించేది. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా జిల్లాలోని యర్రగొండపాలెం, దర్శి, మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి నియోజకవర్గాల పరిధిలో అధికారికంగా 23 మండలాల పరిధిలో 742 గ్రామాలకు చెందిన లక్షలాది మంది ప్రజలకు సురక్షిత తాగునీరు అందే అవకాశం ఉంది. అనధికారికంగా మరో 400 గ్రామాలకు తాగునీరు అందించవచ్చు. భూగర్భజలాలు సైతం పెరిగి జిల్లా వ్యాప్తంగా బోరు బావులు, తాగునీటి పథకాలకు పుష్కలంగా నీరు అందేవి.



లక్షలాది మంది ఎదురుచూపు

వెలిగొండ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుందా అని ప్రకాశం జిల్లాతోపాటు వైఎస్సార్ జిల్లా, పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని లక్షలాది మంది ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. ప్రధానంగా జిల్లాలో తీగలేరు మెయిన్ కెనాల్ ద్వారా పెద్దారవీడు, దోర్నాల, యర్రగొండపాలెం, త్రిపురాంతకం, పుల్లలచెరువు మండలాల పరిధిలోని గ్రామాలకు సాగునీటితోపాటు తాగునీరు అందాల్సి ఉంది. గొట్టిపడియ కెనాల్ ద్వారా మార్కాపురం, పెద్దారవీడు మండలాల్లో, వెస్టన్ బ్రాంచ్ కెనాల్ ద్వారా కంభం, రాచర్ల, కొమరోలు, గిద్దలూరు, బేస్తవారిపేట మండలాల పరిధిలోని గ్రామాలకు సాగు, తాగునీరు, గుండ్లబ్రహ్మేశ్వరం రిజర్వాయర్ పరిధిలోని రాచర్ల మండలంలో, రాళ్లవాగు రిజర్వాయర్ పరిధిలోని అర్ధవీడు మండలంలో సాగు, తాగునీరు అందాల్సి ఉంది. ఇక జిల్లా దాటితే కడప జిల్లా పరిధిలో కలశపాడు, పోరుమామిళ్ల మండలాల్లో 43 గ్రామాలు, నెల్లూరు జిల్లా ఉదయగిరి, మర్రిపూడి, దుత్తలూరు, వరికుంటపాడు మండలాల పరిధిలోని 113 గ్రామాలకు సాగు, తాగునీరు అందాల్సి ఉంది. వెస్టన్ బ్రాంచ్ కెనాల్ పరిధిలో కడప జిల్లాలోని కలశపాడు, పోరుమామిళ్ల ప్రాంతాలు, నెల్లూరు జిల్లా గండిపాలెం ట్యాంక్ పరిధిలో వరికుంటపాడు, ఉదయగిరి ప్రాంతాల్లో సాగు, తాగునీరు అందాల్సి ఉంది.

వెలిగొండ నీరందాల్సిన గ్రామాలు

మండలం	గ్రామాలు
ప్రకాశం జిల్లా	
అర్ధవీడు	19
కంభం	13
బేస్తవారిపేట	20
మార్కాపురం	44
తర్లుపాడు	34
దొనకొండ	37
కొనకనమిట్ల	63
కురిచేడు	3
కనిగిరి	40
మర్రిపూడి	2
పొదిలి	4
హనుమంతునిపాడు	95
వెలిగండ్ల	69
చంద్రశేఖరపురం	43
పామూరు	25
రాచర్ల	34
కొమరోలు	51
గిద్దలూరు	44
త్రిపురాంతకం	9
దోర్నాల	6
పెద్దారవీడు	25
యర్రగొండపాలెం	27
పుల్లలచెరువు	35
వైఎస్సార్ జిల్లా	
పోరుమామిళ్ల	27
కలశపాడు	16
పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా	
ఉదయగిరి	15
దుత్తలూరు	34
మర్రిపూడి	38
వరికుంటపాడు	26

సర్కారు 'లెక్క'సెక్కాలు

మూడేళ్ల కాలంలో వెలిగొండ ప్రాజెక్టుకు రూ.800 కోట్లు కేటాయించామని చంద్రబాబు సర్కారు లెక్కలు చెబుతోంది. కానీ ఇప్పటి వరకు రూ.600 కోట్లు కూడా ఖర్చు పెట్టిన పాపానపోలేదు. దీంతో పనులు ముందుకు సాగడం లేదు. ఈ లెక్కన మరో రెండేళ్లకు కూడా ఫేజ్–1 పనులు పూర్తయ్యే పరిస్థితి లేదు. వెలిగొండ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.2,000 కోట్లకు పైగా పెంచడం మినహా ప్రభుత్వం చేసింది శూన్యం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కనీసం రూ.1000 కోట్లు సకాలంలో ఖర్చు పెట్టి ఉంటే ప్రాజెక్టు ద్వారా ఇప్పటికే తాగు, సాగునీరు అందించే అవకాశం ఉండేది. జిల్లా వాసుల కష్టాలు తీరేవి. కానీ చంద్రబాబు సర్కారు వెలిగొండపై ఏ మాత్రం శ్రద్ధ చూపించడం లేదు.

పతాక స్థాయికి నీటి కష్టాలు

జిల్లాలో తాగునీటి కష్టాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. సాగర్ నీటితో 292 చెరువులను నింపినా ప్రస్తుతం అవి అడుగంటాయి. మిగిలిన చెరువుల్లోనూ పట్టుమని పది రోజులు కూడా నీరు అందే పరిస్థితి లేదు. దిగువకు నీరు వదిలేందుకు సాగర్, శ్రీశైలంలో సైతం గరిష్ట నీటి మట్టం లేదు. వర్షాలు కురిసి ప్రాజెక్టులకు నీరు చేరితే తప్ప గత్యంతరం లేదు. జిల్లాలో ఒంగోలు, యర్రగొండపాలెం, మార్కాపురం, గిద్దలూరు, దర్శి, కందుకూరు తదితర ప్రాంతాల్లో నీటి కష్టాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి.

అందేది అరకొర నీరే

పేరుకు ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తున్నా.. నీటి ఎద్దడి ఉన్న గ్రామాల్లో అవసరమైన మేర అందించడం లేదు. కొన్ని కుటుంబాలకు మొక్కుబడిగా మాత్రమే నీటిని అందిస్తున్నట్లు తెలుస్తోంది. కొన్ని గ్రామాల్లో ట్యాంకర్ నీటిని సరిపుచ్చుతున్నారు. పూర్తిస్థాయిలో నీరందకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నీటి ఎద్దడి నేపథ్యలో జిల్లాకు 4 టీఎంసీల సాగర్ జలాలు వదలాలని అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. ఇప్పటికే సాగర్, శ్రీశైలంలో నీరు అడుగంటడం, నీటి విడుదల అంతర్ రాష్ట్ర సమస్య కావడంతో ఇప్పట్లో జలాలు వచ్చే పరిస్థితి కానరావడం లేదు. ఇదే జరిగితే జిల్లాను నీటి సమస్య ఒక కుదుపు కుదపనుంది.

జోరుగా నీటి వ్యాపారం

జిల్లాల వ్యాప్తంగా నీటి వ్యాపారం ఇప్పటికే జోరందుకుంది. ఇప్పటివరకు ప్రజలు తాగునీటిని మాత్రమే కొనుగోలు చేస్తూ వస్తున్నారు. నీటి కొరత నేపథ్యంలో రోజువారీ అవసరాలకు సైతం నీటిని కొనుగోలు చేయాల్సి వస్తోంది. దీంతో జిల్లా వ్యాప్తంగా నీటి కొనుగోలు వ్యాపారం రూ.కోట్లలో సాగుతోంది.



ఏడుస్తున్న ఒంగోలు ప్రజలు

ఒంగోలు అర్బన్ :

ఒంగోలు నగరంలో నీటి కష్టాలు తీవ్ర రూపం దాల్చాయి. 3 లక్షలకు పైగా జనాభా ఉన్న నగరానికి గతంలో మూడు రోజులకోమారు తాగునీరు సరఫరా చేసేవారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల్లో నీరు అడుగంటిన నేపథ్యంలో ఏడు రోజులకు ఒకసారి నీరివ్వడం గగనంగా మారింది. ఏడు రోజుల అనంతరం అర్ధగంటపాటు నీరు వదిలినా.. అవి మట్టితో కూడిన ఎర్ర నీరు కావడంతో ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. నగరపాలక సంస్థ అధికారులు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్న నీటిని ఒంగోలు వాసులు కొనుగోలు చేయాల్సిన పరిస్థితులు దాపురించాయి. నీటి సరఫరా కోసం టెండర్లు ఆహ్వానించి ట్యాంకర్ల సంఖ్యను పెంచారు. అయితే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసే కొంత మంది ఇదే అదనుగా ఒక్కో ఇంటికి 10 రూపాయల చొప్పున డబ్బు వసూలు చేస్తున్నారు. ట్యాంకర్ ఒక వీధిలోకి ప్రవేశించిన తర్వాత ఒక్కో ఇంటికి కనీసం పది బిందెలు కూడా పట్టుకునే పరిస్థితి లేదని, 5 లేదా 6 బిందెలు మాత్రమే ట్యాంకర్ ద్వారా నీటిని తీసుకుంటున్నామని, ట్యాంకర్లు తీసుకువచ్చిన వ్యక్తులు ఇంటింటికీ డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. రామనగర్, బలరాం కాలనీ, కేశవరాజుకుంట, అన్నవరప్పాడు తదితర ప్రాంతాల్లో ట్యాంకర్ల నిర్వాహకులు డబ్బు వసూలు చేస్తున్నట్లు సమాచారం. దీనిపై నగరపాలక సంస్థ కమిషనర్ వెంకట కృష్ణను వివరణ కోరగా.. 'నగరపాలక పరిధిలో ట్యాంకర్ల ద్వారా నీటిని పొందుతున్న వారు ఎవరికి ఒక్క రూపాయి కూడా ఇవ్వద్దు. ట్యాంకర్ల ద్వారా నీటిని తెచ్చిన వాళ్లు ఎవరైనా డబ్బు అడిగితే మాకు ఫిర్యాదు చేయండి. వెంటనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. నీటి సరఫరా కోసం డివిజన్ల వారీగా అసిస్టెంట్ ఇంజినీర్లను కేటాయించి ఫోన్ నంబర్లు కూడా ప్రకటించాం' అని తెలిపారు.

నగరంలో ఏడు రోజులకోసారి తాగునీరు



నీటి విడుదలపై అనుమానాలు..?

సాక్షి ప్రతినిధి, ఒంగోలు: జిల్లా తాగునీటి అవసరాల కోసం 4 టీఎంసీల నీరు కావాలని జిల్లా అధికారులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా ఇప్పట్లో నీళ్లు వచ్చే పరిస్థితి కానరావడం లేదు. ఇప్పటికే శ్రీశైలం, నాగార్జున సాగర్ జలాశయాలు చుక్క నీరు లేక ఒట్టిపోయాయి. దీంతో ఆ ప్రాజెక్టుల నుంచి దిగువకు నీటిని విడుదల చేసే పరిస్థితి లేదు. కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలోని మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసి ఆల్మట్టి, నారాయణపూర్ జలాశయాలు పూర్తిగా నిండాయి. అయినా రెండు రాష్ట్రాలు దిగువకు నీటిని విడుదల చేయడం లేదు. పైపెచ్చు కేటాయింపులకన్నా అధికంగానే సదరు రాష్ట్రాలు నీటిని వాడుకుంటున్నాయన్న ఆరోపణలున్నాయి. జిల్లాలో తాగునీటి ఇబ్బందులు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో నీటి కోసం జనం అల్లాడిపోతున్నారు. మరోవైపు 4 టీఎంసీల నీటిని ఇచ్చి దాహార్తి తీర్చాలని అధికారులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇదే విషయాన్ని కృష్ణా బోర్డు సమావేశంలో గట్టిగా చెప్పాలని కోరారు. మంగళవారం జరిగిన బోర్డు సమావేశంలో ఎగువ రాష్ట్రాలు కృష్ణా జలాలు దిగువకు విడుదల చేసేలా ఒప్పించే ప్రయత్నం చేసి తాగునీటి ఇబ్బందులు తీరుస్తారని అందరూ ఆశించారు. ఈ మేరకు మంగళవారం విజయవాడలో కృష్ణా రివర్ బోర్డు సమావేశం జరిగింది. సమావేశంలో కృష్ణా పరివాహక ప్రాంతాల్లోని జిల్లాల్లో తాగునీటి ఇబ్బందులను ఆయా ప్రాంతాల అధికారులు బోర్డు చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. దిగువ ప్రాంతాలకు న్యాయం చేసే నీటి పంపిణీ విధానాన్ని అమలు చేసేలా కేంద్రానికి లేఖ రాయాలని ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన అధికారులు చైర్మన్‌ను కోరారు. ఈ ప్రతిపాదనతో ఏకీభవించిన బోర్డు చైర్మన్ ఈ మేరకు కేంద్రానికి లేఖ రాస్తామని హామీ ఇచ్చారు. అయితే ఎగువ రాష్ట్రాలతో మాట్లాడి ఎప్పటికీ దిగువకు నీటిని విడుదల చేస్తారో తెలియడం లేదు. దీనికి మరింత సమయం పట్టే అవకాశం ఉంది. కనీసం కేంద్ర ప్రభుత్వంపైనా ఒత్తిడి తీసుకువచ్చి ఆయా రాష్ట్రాలను నీటి విడుదలకు ఒప్పించే ప్రయత్నం చేయాలి. ఇది ఎప్పటికీ జరుగుతుందో తెలియని పరిస్థితి. దీంతో ఎగువ నుండి నీరెప్పుడు వస్తుందో తెలియక జిల్లావాసుల్లో ఆందోళన నెలకొంది. మరోవైపు ఇప్పటికిప్పుడు భారీ వర్షాలు కురిస్తే తప్ప నీరొచ్చే పరిస్థితి కానరావడం లేదు. వర్షాలు కురవకపోతే జిల్లావాసుల గొంతులు ఎండటం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేసి గొంతులెండకముందే జిల్లా వాసులకు గుక్కెడు నీరందించే ప్రయత్నం చేయాల్సి ఉంది.

నీళ్ల కోసం రోడ్డెక్కిన మహిళలు

పొదిలి :

పొదిలి పట్టణం ఏడో వార్డులోని విరాట్ నగర్, పిచ్చిరెడ్డితోట, నిర్మలా కాన్వెంట్ ప్రాంతాల్లో మంచి నీటి సమస్య తీవ్రరూపం దాల్చింది. అధికారులకు పలు మార్లు నీటి సమస్య గురించి వివరించినప్పటికీ ఫలితం లేకపోవడంతో మహిళలు ఆగ్రహించారు. బుధవారం వార్డు సభ్యుడు బాషా ఆధ్వర్యంలో ఏడో వార్ డుమహిళలు ఖాళీ బిందెలతో స్థానిక విశ్వనాద్‌పురం సెంటర్లో రాస్తారోకో చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. రోడ్డుపై బైఠాయించిన మహిళలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ మంచినీటి సమస్య తీర్చాలని కోరారు. సమస్య పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చే వరకు కదిలేది లేదని మహిళలు భీష్మించడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. అధికారులతో మాట్లాడి నీటి సమస్య పరిష్కరిస్తామని స్థానిక ఎస్ఐ సుబ్బారావు హామీ ఇవ్వడంతో మహిళలు రాస్తారోకో విరమించారు



పొదిలిలో రాస్తారోకో చేస్తున్న మహిళలు

'వెలిగొండ' పూర్తి చేసుంటే నీటి కష్టాలు ఉండేవా?

అధికారంలోకి వచ్చిన తక్షణమే వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తామని 2014 సార్వత్రిక ఎన్నికల సమయంలో పదేపదే హామీలు గుప్పించిన నారా చంద్రబాబునాయుడు.. అధికారం చేపట్టిన తర్వాత ఏడాదికో మాట చెబుతూ ప్రజలను ఏమార్చే ప్రయత్నం చేశారన్న విమర్శలున్నాయి. 2016లో ఫేజ్–1 పనులు పూర్తి చేస్తామని ప్రకటించిన సీఎం చంద్రబాబునాయుడు.. పనులు కాకపోయేసరికి 2017 జూన్‌కు వాయిదా వేశారు. అదే సమయంలో 2017 జూన్‌లో నీరిస్తామని ఆర్భాటంగా ప్రకటించారు. సీఎం చెప్పిన గడువు దాటిపోయి నెలవుతోంది. చంద్రబాబు అధికారం చేపట్టి మూడేళ్లు పూర్తయింది. నేటికీ వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ పనులు పూర్తి కావడం కలగా మారింది. టన్నెల్–1, 2 పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉండిపోయాయి. బకాయిలు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు పనులు నిలిపివేశారు. టన్నెల్–2 పనులు పూర్తిగా ఆగిపోగా, టన్నెల్ -1 పనులు నత్తనడన సాగుతున్నాయి. కాంట్రాక్టర్లు పనులు వేగవంతం చేయలేదన్న సాకు చూపి కొల్లంవాగు వద్ద హెడ్‌రెగ్యూలేటర్ పనులతోపాటు అటు వైపు నుంచి టన్నెల్ పనులు చేపట్టనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. దీని మాటున ఆర్థిక లబ్ధి చేకూర్చడమే పరమావధిగా అధికార పార్టీకి చెందిన నేతకు సదరు కాంట్రాక్టు పనులు అప్పగించింది. నిబంధనలకు విరుద్ధంగా రూ.100 కోట్ల పనికి సింగిల్ టెండర్‌ను ఆమోదించారు. ఇది వివాదస్పదంగా మారింది. సదరు కాంట్రాక్టర్ కోసమే నిబంధనలను మార్చారని గోదావరి ప్రాంతానికి చెందిన ఓ కాంట్రాక్టర్ కోర్టుకెళ్లేందుకు సిద్ధమయ్యారు. కడప జిల్లాకు చెందిన ఆర్‌కే ఇన్‌ఫ్రాకు పనులు అప్పగించినట్లు అధికారులు ప్రకటించినా ఇప్పటికీ పనులు మొదలుకాలేదు.



వెలిగొండ టన్నెల్ పరిశీలిస్తున్న చంద్రబాబు(ఫైల్)

తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది

- సాగర్ నీటిని వెంటనే విడుదల చేయాలి
- ప్రభుత్వ ముఖ్య కార్యదర్శిని కోరిన జేసీ..

ఒంగోలు టౌన్: జిల్లాలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నందున వెంటనే నాగార్జునసాగర్ నీటిని విడుదల చేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి కోరారు. బుధవారం సాయంత్రం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అర్బన్, రూరల్ ప్రాంతాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. సమస్యను పరిష్కరించేందుకు సాగర్ నీటిని విడుదల చేయాలన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ మాట్లాడుతూ తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నచోట్ల ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. జిల్లాల్లో బెల్ట్ షాపులు పూర్తి స్థాయిలో తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాల్లో గుర్తించిన ఇసుక రీచ్‌ల్లో అక్రమ ఇసుక తవ్వకాలు జరగకుండా గట్టి నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సీపీఓ కేటీ వెంకయ్యతోపాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.